c

మించుపల్లె

★

RAVI BOOK SELLERS &
STATIONERS,
Himayathnagar,
Hyderabad A.P.

'విద్యారత్న'
నిడుదవోలు వేంకటరావు ఎం. ఏ.

I
కపిలవాయి లింగమూర్తి
యం.ఓ.ఎల్.
నాగర్‌కర్నూల్

మించుపల్లె

తెలుగు నాటకము

కపిలవాయి లింగమూర్తి
M. O. L.
ఆంధ్రోపన్యాసకుడు
నాగర్‌కర్నూల్-పోస్టు, మహబూబ్‌నగర్-డిస్ట్రా

కృతికర్త:
'విద్యారత్న' నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.
ఆంధ్ర శాఖాధ్యక్షుడు
మద్రాసు విశ్వవిద్యాలయము - మద్రాసు

THE ANDHRA BOOK HOUSE
Sultan Bazar Hyderabad (A.P.)

ప్రకాశకులు:
పద్మాలయా పబ్లికేషన్స్ - గుంటూరు

॥

చతుర్థ ముద్రణము 1959

1000 ప్రతులు



వెల : రు. 1.75

నాగార్జున ప్రింటింగ్ వర్క్స్,
కాచిగూడ, హైద్రాబాద్.

మించుపల్లె

★

ం

శ్రీరమణీయమై పుడమిచేడియ దాల్చిన యాణిముత్తెపుం
బేరనఁగం గళింగమునఁ బేరనఁగం జను లాంగలీనదీ
తీరమునందులం దనివితీరని సంపదకుం బదమ్మ్మె చె
న్నారును మించుపల్లె జనతాఖిలదుఃఖరుజాపహారమై.

సరములఁగూర్చు ముత్తియపుఁజాలులలీల గృహంబులన్నియున్
దిరుగులు లేక నేకగతిఁదిన్నఁగ కన్గవచూపు మేరఁగాన్
సరి నిరుప్రక్క కాల్నడలు చక్కనిదారపుఁబోగులాటచేఁ
బరగును మించుపల్లె యల పంటవలంతి లలంతి పోలికన్.

శ్రీగసితోపమాన, సమశీతలతాలఘుతాచ్ఛతా గుణో
దాత్తయునైన వారిఁ జెలు వందుల మిన్నులు దర్గినట్లుగన్
దీరము నిండి యొప్పు నవనీసతిమాతయుఁబోలె జీవనా
ధారముగాఁగఁ బల్లె కమృతంబు ఘటంబుల నించెనో యనన్.

మించుపల్లె

తెలుపగు పారిగోడలును, దీర్చినమిద్దెలు, రచ్చపట్టు
చలును నిగారముంగలుగు నల్పు మెఱుఁగుటరంగుటీ
గులసతిపూజకుం దుఁలసికోటయుఁ గోష్ఠము లాలమందలున్
గలిమినెలంత కాపురముగాఁ గనుపట్టు గృహాంబు లచ్చటన్.

గాదెయు బోదెయు గేదెయు
వేదనినాదంబు హోమవేదిక యావుం
బూదయుఁ బాదును, బాదుక
లేదని కన్పట్టు గృహాము లే దచ్చోటన్.

పేరామనికామెతలై
గారామున పెంపుగనిన కల్పకతరులై
యారామ వృక్షములు సీ
తారామనుఁగోరు కన్నుఁదమ్ముల కింపై.

వలరాచవారి ధనుశర
ముల కల్లెనలకును నిదియ మునుమనఁ జెఱకుల్
దలిరులు తుమ్మెద లెసగెడుఁ
బొలముల నెలమావులందుఁ బూవుందోఁటన్.

ఊరికి నీశాన్యంబున
గౌరీశ్వరునాలయంబు గన్పట్టును బి
ల్వారామమధ్యమునఁ గర
వీరములకు నాగలింగవిరులకు నిరవై.

అగ్రహారంబు సై బుతి నలరుచుండు
సర్వతోముఖయాజి యజ్ఞస్థలంబు
దక్షిణంబునఁ బృథునింబవృక్ష వాటి
గ్రామదేవత పోలమ్మ్మ కాపురంబు.

రాచపెన్నాటపల్కును రావివేఁప
గచ్చుదిమ్మను నంటిన రచ్చరాయి
పేరుకడకల్గు నప్పన గ్రైగడబుగత
గారి లోఁగిలి కెదుటి బంగారుపీఁట.

మిత్తి కెఱయైనపతి నతి
యత్తమిలుచుఁ బసుపుచీర నగ్గినిఁ జూపెన్
సత్తెమున కుత్తరంబున
కొత్తడిముడి నాగమాంబగుండము తనరున్.

మించుపల్లె

పైవరుసఁ దీర్చికట్టిన పఱపుటిండ్లపె
రటిలోఁ గ్రొత్తనాఁటిన మిరపగుడ్డె
కంద బచ్చలి నీటివంగలును చేపు
పెండలము దుంపకూరమళ్లుండు మెండు.

కాఁకరయు బీర పొట్ల యాఁగాకరయున్ను
దొండ యాదొండ నేదొండ మెండుకొనఁగ
దోస మూఁడురకంబులు తోఁటకూఁర
యాఱురకములు నచ్చట నలరుచుండు.

పెరట గృహాలక్ష్మి నీరాడఁ బెట్టినట్టి
ముదురు నునుచాయ పసుపు చేముద్దలనఁగ
నూతిపళ్ళెంబు చెంగటి గోతిదరిని
నిమ్మలును దబ్బచెట్లును నిండియుండు.

ఆనలం గొమ్మలం జెలువారుపాదు
లలనుకొనియున్న పందిళ్ళ చలువనీడఁ
బ్రొద్దుపొడిచినతోడనే చద్దికూడు
గుడిచి యాట్లాడుదురు బాలకులు సతమ్ము.

మించుపల్లె

ప్రొద్దున పాలనుం బిదికి బూదల నమ్మలకప్పఁ జెప్పివే
చద్దులమెక్కి పచ్చికలచాయల సొమ్ములమేఁపుచుం బులుం
బొద్దులు గట్టి నెత్తినిడి ప్రొద్దటు ప్రాలకమున్న బక్కలన్
చద్దయుఁదోలితెత్తురు ముదంబున నచ్చటి యాలకాపరుల్.

దుక్కిపదనైననేలను దున్ని పిదప
విత్తులను జల్ల మొలకలై హత్తుకొనిన
వెనుక కష్టించి పైరుగావించి వాని
కాపుఁగా నుందు రచ్చటి కాఁపువారు.

మేలి బంగారుతీగెల మిసిమి బంట
చేల నిండారువెన్నెలరేల బయల
నేలపాటలఁ బాడుదు రింపుమీఱ
పాలికాఁపులు; వారల ప్రబుకె ప్రబుకు.

తలకు చుట్టగుడ్డ, మొల గోచి, యొంటట్ట
ప్రాఁత చెప్పు, పెద్ద బాణకట్టి
మంటికడవ, నులకమంచంబు, పూరిల్లు
కలిగి బారికాఁడు కాఁచు పల్లె.

మించుపల్లె

అప్పుసేఁతలుచేయమి, గొప్పకొఱకు
తప్పుదారులు ద్రొక్కమి, ముప్పుతటిని
త్రిప్పటులు లేని మనుగడ నొప్పుజనుల
కుప్పతోఁగూడ తొమ్మిది యుండు నచట.

అరుణోదయంపు బంగరుఁచాయపసుపు మై
నిగ్గుల కొక వింతనీటు గూర్ప
మెఱుఁగు లీనంగ దోమిన రాగిబిందియ
భుజపేామలతికకుఁ బూవ్ఁగాఁగఁ
గైవంపునున్న నీర్కావిమడుంగులు
చేదమ్మి కొకవింత చెలువ మొసఁగ
నొడలంట బిగిగట్టు తడిబట్ట నెమ్మేని
పొంకంబు బింకంబు పొలుపుఁ దెలుప

పసుపు పారాణిపాదముల్ పల్లవింప
నడుము లల్లాడ నొయ్యారి నడకతోడ
జలముఁ దెత్తురు పంచయజ్ఞముల కచటి
తలిరుపాయంపుసోమిదమ్మలు సతమ్మ.

మి ం చు ప ల్లె

తెల్లకాటుక బోలిన కల్లబొల్లి
వెల్లిపూతల నెఱుఁగరు వెలఁదు లచట
సమిమిసల నీను మైజిగి నెసక మెసగఁ
బసను మించెడు సునుఁజాయ పసుపుగాని.

వింతయంచు నొడలు వెల్లడియగు మంచు
జిలుఁగువలువ లెఱుఁగ లలరుబోండ్లు
పడుగు పేక గంజిపదనిడఁ దఱచగు
గువ్వయంచు ముతుకకోకగాని.

పుట్టునాటి చెలువ ముట్టిపడినయట్లు
కట్టు బొట్టు జుట్టు గడనమీఱఁ
బుట్టినింటఁ గాలు పెట్టినయింటను
గుట్టు మట్టు మీఱ కోమిరె లుండ్రు.

ఒడలినిండ బట్ట మెడనిండ నగలును
గడుపునిండ పిల్లకలిమి గలిగి
మొగమునిండ పసుపు ముతుక కుంకుమబొట్టు
నిల్లునిండు నైదు వెల్లనిండు.

మి ం చు ప ల్లె

ముడి ముచ్చటలు వాలుజడలతీరులు లేని
నడుపాపటల చుట్టు జడలబలువు
కొనవ్రేలిమెదపుల గొనలుదీరిచినట్టి
రకమైన కొయ్యకాటుకల నలుపు
ఎడలేక విడివోక మెడపట్టు ముడిపట్టు
పైరిణీ మోచేతిపట్టుబిగువు
కట్టుకొంగులకూర్పు కడకొంగు చేర్పుల
నెడమపైటలచీర నెసగు మురువు
నొయ్యన నొయ్యన నొయ్యార మొప్పు నడవు
తియ్యతియ్యని మాటల తేట నగపు
తెలిమెఱుంగుల యందెల గిలుకుటులివు
తెలుగునాటను నాపల్లెచెలువ చెలువు.

పాతరలు గల్గు మేలిడంపకపుప్రాలు
చేతిమీద చుఱుక్కన నేతిజాలు
చేతమును చల్లజేయు మజ్జిగలు పాలు
ప్రాతిగా నిచ్చు నాలు నా పల్లెపాలు.

మి ం చు ప ల్లె

అడుగడుగునకు నోగిర మెడముగాఁగ
నుడుకగు కషాయపానీయ మొదవ దచట
పేయమై కవ్వమున వెన్నఁ దీయఁ దీయఁ
దీయనై నటి మజిగతేటగాక.

ఒడలు చెడి గడన యెల్లను కడకుఁ దెచ్చు
నుడుకు నీరంపు వింత త్రాగుడులు లేవు
మల్లెపూవట్ల మొల్లమై చల్లనగుచుఁ
దెల్ల నై నట్టి తరవాణి తేటగాక.

లోన సీతును పైవేఁడి నూనుకతన
మండు వేసవినైన మంచునీరు
మధ్యమధ్య పానీయంబు మాఱుకొనరు
కడితజినిగొను కుడినీరుగాని జనులు.

వేళపాళ, వీలుచాలు లే కిచ్చమై
కొనఁగఁ దినఁగఁ ద్రాగ ననుపుగాఁగఁ
జేర నచటలేవు చిఱుతిండియంగళ్ళు
రంగునీటి నమ్మి నంగడులును.

మి ం చు ప ల్లె

ఉడుపుపై ని యుడుపు, యుడుపులో నుడుపును
మెడల నొడలఁ దొడల నడుగులకును
తొడుగు లంటి యుంటి దొడుగు లచ్చట లేవు
కడకు నెండవేఁడి నుడికిపోవ.

తలకు నెండతటిని తడియంగవస్త్రంబు
చలికి జమిలినేత జంటబట్ట
మొలకు నేడుమూళ్ళ ముతుకపంచెలచాపు
గలుగఁ జాలు జన్నిగట్టులకును.

మడిప్రత్తి నిడిచి కదురున
వడికిన రాటంపునూలు పదనిడి యల త్రొ
క్కుడుపలక నేఁతబట్టల
పొడమించుచు కట్టువారు పుణ్యులు గారే!

మిట్టుపల్లంబులౌ తలమీఁదిజుట్టు
మిగులుగాఁ గత్తిరించిన మీసకట్టు
లసదుగాఁ బొసగింపనియట్టి బొట్టు
గడనసేయునె బ్రాహ్మణగౌరవంబు.

మించువలె
- ప్రాసనీసములు -

లక్కవెట్టుచుఁ గుండలములలో బంగారు
చల్లగా లాఁగు కంసాలి యొకఁడు
మక్కువెట్టుచుఁ మంచిమాని చేవను రూప
డంచెడునట్టి వడ్రంగి యొకఁడు
తుక్కువెట్టుచు మంచిదూదిగాఁ బఱపును
దీర్చెడునట్టి దూదేకుఁ డొకఁడు
ముక్కవెట్టుచు జర్మమును నెల్ల లాఁగి చె
డావులుచేయు గొడారి యొకఁడు
రొక్కమునకయి నాలుక టక్కువెట్టి
నిక్కమును దాచు సాకిరి యొక్కరుండు
లెక్కకైనను నాయూర లేఁదు; దాన
నక్కువై చేయినిడి ప్రజ హాయిఁ గంఱడు.

చేతిజిడ్డంటిన చెల్ల దీరూపాయి
నోటు నాకేలని నూనెవాఁడు
మడిచికట్టిన చిర్గి మాఱు దీ రూపాయి
కాకితం బేమని కట్టెవాఁడు

మి ం చు ప ల్లె

కరవాకకోనుటి కట్టుకో ఁడిబొమ్మ
చీటి నాకేలని సేద్యగాఁడు
నగదుకై పనిచేసినాను. ఈ ముద్దర
బొమ్మ నా'కేలని పూటకూలి

కాకితమె గాని రూపాయి కళ్ళఁబడదు
చేయనిక వెచ్చమనుచు మా నాయనమ్మ
యనెడు మాటలు వినఁగరా వచట, విన్న
కంగుకంగను బరువు రొక్కంబుధ్వనులె.

ఇల్లరికిఁ బుల్లరికి గల్గు నల్లరులును
అంగడినిగల్గు చాకలి మంగలియును
ముంగురులుగల్గు భాపనమొగపుసిములు
మందునకు నైన నాపల్లెయందు లేవు.

పచ్చిపసు పల్లమును మాసుపత్రి వసయు
దుంపరాష్ట్రిము మొదలి వస్తువ్రులు ప్రోది
గల కుదుళ్ళను ముసలమ్మ లెలమిఁ బెంత్రు
పాలపాపల కుపయోగపడు నటంచు.

మించుపల్లె

కడుపు నిండఁగఁ గలుగు దంపుడుల ప్రాలు
నొడలు నిండంగఁ జాలెడు వడకునూలు
కడవలకు నిండఁగలుగు మీఁగడలపాలు
కడగలుగు పల్లెమనుగడ గనుఁ చాలు.

"చదువుసాములు గలిగిన బెదరులేదు
కదురు కవ్వంబు దిరిగిన కలవులేదు
కుదురు కూఁటిమి గలిగిన కొదువలేదు
పదుగురొకఁటైన నెన్నఁడు భయము లేదు."

అనెడు మాటల కా పల్లెయందు గలుగు
ప్రజల జీవితసరణి యర్థంబుఁ దెల్పు
దోరసిని గంటమును నొక్కతీరుగాఁగ
నడపు నప్పనమంత్రి యున్నట్టికతన.

ఆపల్లె యొక అగ్రహార మౌకథను
ఈపైని వినిచెద నింపుగా వినుఁడు.

బడిబాపఁడు, గడిఁజేఁ డం
గడికోమటి మడినికాపు గలిగెడి తొలిక
ట్టడిచేఁతల నడకలచే
నడరించుంగాదె యగ్రహారం బెపుడున్.

మి ం చు ప ల్లె

అడిత్రావ్వడైన, వఱదల
యెడనైనను, కిత్తు నంటు నెడరున నిడుముల్
ఒడుదుడుకులేని మనుగడ
నడరించుంగాదె యగ్రహారం బెపుడున్.

తెలినీరును, తలిరాకును
వలితెమ్మర లలరువలువ వలసిన కుడుపున్
దెలినుడులును, తొలినుడులును
నలరించుంగాదె యగ్రహారం బెపుడున్.

అడలడివో గడుమే లం
దెడు నాబారాబలావతీ పద్ధతినిన్
మడి, గుడి, బడి, గడి నంగడి
నడరంగాఁజేయు నగ్రహారం బెపుడున్.

పుష్టిఁ దుష్టి శాంతిఁ బూర్ణాయురారోగ్య
భోగ్యములును నిష్టపూర్తములును
నలరుగాన నైహికాముష్మికానంద
హారి యగుచు నగ్రహార మమరు.

అన్నియున్నయిట్టి యగ్రహారంబులో
బాపఁ డొకఁడు లేమిఁ బాపుకొనఁగ
గజము నాశ్రయించి గజము నెక్కినయంత
సిరినిఁ బొందెఁ దానిఁ జెప్పువాఁడ.

ఆ యకరమున బ్రాహ్మల నాయవార
మెత్తి పంచాంగమును జెప్పి యెట్టులెటులో
నాలుబిడ్డలపోషణ కలుకువడుచు
లేమి జీవించు నొక్కఁడు సోమశర్మ.

అతడు పిన్ననాఁడె పితనుగోల్పోయిన
కతన నొండు విద్య గాంచలేమి
వడుగునాటిమాట వ్యర్థంబుగాకుండ
యాయవారవృత్తి నధిగమించె.

మి ం చు ప ల్లె

రోకలిమియుఁ జేకలిమియు
వాకలిమియు లేని యట్టివాఁ డిగుట నతం
డే కలిమి కీ లెఱుంగక
పైకొలఁదుల పొంతపోక బ్రదిమిం గనుచున్.

ఆయవార మదియ యాదరు వైనను
పంచభిక్షుఁ దుష్టి నించుచుండు
పిలిచి యాదరమునఁ బెట్ట వలసినంత
కన్న హెచ్చుగాఁగ నతఁడు గొనఁడు.

ద్వారమునంచు కన్పడినయంతనె లోఁగిలివారు బియ్యమో
కూరయెు, కాయెు, పండో, తమకుంగలదానిని యాయవారమున్
కూరిమిఁ బెట్టు దానిఁగయికొంచును నింటికిఁ దెచ్చియిచ్చి సం
సారమునీఁదు; పేదబీమిచాయల వించెడు పూరియింటిలోన్.

తడఁబడకుండఁగా నొరుల తప్పులో యెుప్పులో గ్రుక్కఁద్రిప్ప కే
బడబడ వాగలేఁ డిఁకను 'పైకిపటారము లో లొటార'మో
వెడవెడ మూఱువేసముల వేయఁగలే; డిఁక మాటలాడుచో
మడతలెఱుంగలే; డెటులమన్ననఁ జెందెఁడు బ్రాహ్మణుండిలన్.

మి ం చు ప ల్లె

కప్ప విప్ప సమర్థుండు గాఁడు, లేని
గొప్పఁ జెప్పంగలేఁడు, లేకున్న దేహి
యనుచు యాచింపనేరఁ డెట్లబ్బు సిరి? యు
మాయికుఁడు బ్రాహ్మణుం డంతమాత్ర నాలు.

"ఆలు తలనునాడు నాలుక యగుచుండు;
జాయ నడక నుడులజాయఁ దిరుగు;
దార కూర్చుపూలదారమై, కలియును
దార పాలఁ పంచదారపోలె."

ఇంతిగాన నామె యిలు దిద్దితీర్చెడు
మడఁదిగాన నోర్మి నడరియుండు
నొరునిఁ జూడ వెఱచు నుగ్మలి గావున
మగువ గాన తావి నెగడుచుండు.

కడచంటిని, నెడచంటిని
కుడియెడమల కొంగు పట్టుకొని పైఁబడుచున్
మెడకాళ్ళఁజుట్టు బిడ్డల
కడు నోరిమి సాకు నామె గంపెం డైనన్.

మి ం చు ప ల్లె

పాయి నిచ్చి కింక ఁ బాయఁగ ఁజేయును
కొంగు దరికిఁ జేర్చి గు స్తరించు
పోరు వెట్టుచుండ నే రీతినో యామె
యూరడించు పిల్ల లొప్పునటుల.

ఆకులఁగాని కంచముల యందిడరామిని నోగిరంబుఁ దా
నాకులపాటు లేక తినునంతకు మిక్కిలి యోర్మితోడుతన్
ఏకడనైన నొక్కమెతు కెంగిలిఁగానకయుండునట్లుగా
నా కులిపాలికామణియ యన్నము పిల్లలకెల్లఁ బెట్టెడున్.

- పాసపీసములు -

కడిచేసి తినఁగ మాఱుగ నేర్చినచోట
నెంతెంత వలయు నంతంత వెట్టు
కడిచేయఁ దినఁగ మాఱుగ నెరనిచోటఁ
గడుమెత్తమెత్తగాఁ గలిపిపెట్టు
కడి చిన్నయైన మ్రింగఁగలేని చోటుల
జాఱుజాఱుగ పెక్కుసార్లు పెట్టు
కడు కింక పెట్టి యూఁకలిగల్గు చోటుల
ముద్దుసేయుచు గోరుముద్ద వెట్టు

మి ం చు ప ల్లె

అడుగఁ బెట్టునుగాని చీకాకుపడదు;
అడలఁజేయదు, పిల్లల కడుపునిండ
కుడుపఁ జే కాలు మూతియుఁ గడిగి మేన
తడియు లేకుండ కొంగునఁ దుడుచు నామె.

ఇంట నున్నను లేకున్న నెట్టులెటులో
యోరిమిని గల్గి లేమి పై కుబుకనీక
జిరపునేగాని తన కెంత చనువునైన
నిరుగుపొరుగుల కేఁగ దా యింటియాలు.

నత్త నావయు నగుచు నున్నట్టి బుడుత
లెల్ల నంతంత నెదుగుచు నేపుమీఱి
కొడుకులును గూఁతులును నీడువడయ, నింట
నా యతియుఁగూడ చాలనిదయ్యె నపుడు.

ముద్దు ముచ్చటఁ దీర్చంగ మొదలె లేమిఁ
బిల్లలకు పెల్లుగానైనఁ బెట్టలేమి,
నోర్మి నిల్లాలు నిమిడించు నుమ్మలికనుఁ
జూచి కడు దుఃఖి యగుచుండు సోమశర్మ.

మి ం చు ప ల్లె

ప్రేకటి నిండుటాలు కనుప్రేగయితోడపగ, బిడ్డలెల్ల పే
రాకలిచ్చు నం దవిలి యల్లన నల్లన నిల్వ, లేమి య
ఱాకలడబెట నేమెయిని నాఅడియే తను చుటుముటగా
గూకటిప్రేళ్ళతోడదెగియె గొబ్బునబాపని తెంపుతీవియల్.

తట్టుముట్టాడునట్టి పేదఱిమి నాత
డనుదినమ్మును కోనేట నంచనీట
స్నానసంధ్యాదిముఖ్య కృత్యములడీర్చి
మృదునిగుడికేగి వలగొని ప్రొమ్మకుచుండు.

అరచందురునిగేరు నళికంబునందున
నెలవైన ముత్తిరునీటిరేక
ఎడమ బుజాన పట్టెడు జన్నిదంబులు
నఱుతను మేలి రుద్రాక్షమాల
కటిదేశమున పింజెకట్ల కీలించిన
నీడ నారించిన నీరుకావి
కుడిబుజంబున చేతి తడి యంగవస్త్రంబు
డాకేల చిన్నతాటాకు గొడుగు

మి ం చు ప ల్లె

చంక పంచాంగమును రాగి సంబెళయును
నలర నీరెండ ప్రొద్దున నాతఁ డేఁగు
యూయవారంబునకు నగ్రహారమందు
"ఱేపకడ దోచు భానునిరూపుగాఁగ."



3

ఊరి చెఱువునకు నుత్తర
తారంబున నప్పమంత్రి ధామము తనరున్
మేరువుపూసఁగ నది పెం
పారెడు గృహమునకు నగ్రహారమునందున్.

నింటగాఁగ ప్రుగ్గు లింటిముంగిటియందు
గుమ్మములను పసుపుకుంకుమంబు
పచ్చతోరణములు పాలగచ్చుటరంగు
లొసగు నప్పమంత్రి యిల్లుగలదు.

సోమశర్మ వచ్చి సూటిగ వాకిలి
గడచి దేహారంబు గడప నిలిచి
శై వదీక్షతోడ శంభుపూజావస
రై కశీలు మంత్రియప్పఁ జూచె.

డంభాచారము గాక నిక్కముగ షట్కాలంబు ధ్యానక్రియన్
గంభంబై పదునాలు పూజలను చొక్కన్ ముద్ర
సాంగుండునై యంభోజంబుల బిల్వవత్రి కలుహారానీక
ముం గూర్చుచున్ శంభుం గొల్చెడు నప్పమంత్రిశివపంచ
బ్రహ్మ మంత్రంబులన్-

అప్పమంత్రిభార్య యన్నమ యతని న
ల్లంత గాంచి మిగుల యాదరమున
"ఈదినమున మీకు నిచ్చట శివపూజ"
అనుఁ దెలిపి చనియె నాఁడుణంబ.

- శబరాలప -

"ఆలుమిగ లిర్వురైనను నన్ని యెడల
నొక్క మెలఁకువ నడకువ నొనరు టొప్పు;
కనులు రెండైన చూపులొక్కటనె దాఁకు
కండ్లు రెండైన నిరుసు నొక్కటనె జుట్టు"
అనెడు సూక్తులు సార్థక మైనయట్టు
లప్పనయు నన్నమాదేవి యొప్పుచుండ్రు.

మి ం చు ప ల్లె

- లక్ష్మ - అన్నమాల -

అప్పనఁగ నన్న మనఁగా

నెప్పుడు వలసినను నప్పు డిది తా రొకమై

దప్పక మెలగుఁట వారల

కప్పన యన్నమను పేర్లు సార్థక మయ్యెన్.

- భారతులలో -

అనుపమపాత్రదాన వరహా స్తిని గౌరిపదారవిందచి

త్తిని నిఖిలౌఘశంఖిని సుధీనుతుఁ డప్పన హృత్సరోజప

ద్మిని యన భర్తతోడ నిలుదీర్చుచు నన్న మదేవి దంపతీ

జనముల దేవి దేవరయు జానగునట్లు చరించు నిచ్చలున్.

గుడి చెఱువు తోఁట నల్లిల్లు కొడుకు నిధియు

కృతి నా సప్తసంతతిఁ గూర్చె ; నప్ప

మంత్రి యిచ్చె బ్రబంధలు మాన్యులైన

సత్కవుల కెల్ల వేమార్లు షకటపముల.

భోగి యయ్యును సంతత త్యాగి యగుట

రాగి యయ్యును నిత్యవిరాగి యగుట

యోగి యాతఁడు సంసార యుక్తుఁడైన

అస్మితాబుద్ధి లేనట్టి యప్పమంత్రి.

అడుగఁడు లేదనఁ డర్థుల
కడ కార్యముపట్ల వేలు గవ్వఁగ జూచున్ ;
వడుగుల గొడుగులు తొడుగులు
మడుగులు నడుగులకు నప్పమంత్రి యెసంగున్.

ఆ కులసతి నాకులనా
నాకులపాలికలనెల్ల నయముగఁ దనుపున్
ఆకులు పోకఁలు రూకలు
కోకలు రైకలులు పసుపు కుంకుమ నిడుచున్.

మంతురుల నప్పనయు సీ
మంతినులం దతనియాలు నన్నమయును దా
రెంతయు సౌఖ్యం బుండిన
చింత యొకటి వారియెడల చిరమై యుండున్.

అప్పమంత్రి పిల్ల లందఱిలోనను
నన్నతోడఁ బుట్టినట్టి యాడు
పడుచు గాన పేరు పార్వతి జనముద్దు
గాఁగఁ బెరిగె పెంపుగారవమున.

ఈడు, జోడు చూచి. యిల్లు వాకిలి చూచి
చుఱుకుఁదనపు మేలి తెఱగు చూచి
అయినయింటివాని కప్పనఁ బెగ్గడ
పెద్దకూఁతు నిచ్చి పెండ్లి చేసె.

పెండ్లియైనవెనుక పెక్కుదినంబులు
గాకమున్నె వరుఁడు కాళి కేఁగె
స్నాతకమునయందుఁ దా కాళి కేఁగెడు
తీరు నిజ మటంచు తెలియఁజెప్ప.

గడచె నెడాది యింకను కాళి కేఁగి
యల్లుఁ డింటికి నేల రాఁడయ్యె ననుచు
తల్లడిల్లిరి పార్వతి తల్లి దండ్రి
పార్వతినిఁ గూర్చి వేఱు చెప్పంగ నేల?

దివసములు రేలు వారముల్ తిథులు పక్ష
మాసముల నిం కొకేడాది మగిడిపోయె
ఆడుపడు చింట; అల్లుని యెపు లేదు;
ఏమి కానున్నదో ముంద ఱెవరి కెఱుక ?

మి ం చు ప ల్లె

ఎసగిన మేనితీవ ననలెత్తుచు, దావుల నించునట్లుగన్
బొసగిన నీలిగౌసెనను బుచ్చిన వెల్లెడు నద్దమట్టులన్
పసనిమెఱుంగులం జిలుకుబంగరు నీరొలికించినట్టులన్
మిసమిసలాడు జవ్వనము మేకొనె కాంతకు నంత కంతకున్.

పండు వెన్నెల వెదఁజల్లు ప్రాయమందు
తాళిఁగట్టిన మగఁడట్టె తరలిపోయె;
చందురునివంటి మగఁడెందా చనియెనేని
కలికిబ్రదు కెల్ల చీకటి గాక యున్నె ?

దూరమున కేఁగుఁగొలఁదిని దోర మగును
దగ్గఱఁగఁ జేరుకొలఁదిని తగ్గుచుండు
జగమునం దెచ్చటను గనఁ జనని వింత
యగ్గి రాజుచు నుండె నా యతివ మదిని.

వెగ్గలమైన వింత వెఱవేఁకిసెగల్ రగులంగ లోననే
బ్రమ్గెడుగానిఁ దా చలువమందులు దెమ్మన దేరినైననున్
బిగ్గరగాఁగఁ జీఱి దిక బేలుదనంబున నక్కనక్కతా
నెగ్గతమైనచోట గుణియించుచు నుండు మనోరథార్థముల్.

క్రోపుడు లాడునట్టి నునుదొంతరసిగ్గులచే నెడందలో
దేపకుఁదేప కొక్కమెయి దీకొనునట్టి తలంపువెల్లి దా
నాపఁగలేదు; పూపవయసైన తలంపులలోని తీపులన్
జూపఁగలేదు: పెన్వాలపుసోఁకును దాపఁగలేదు నిచ్చలున్.

జగములో నగ్గి దగ్గఱఁ జనెడుదానిఁ
గాల్చు, దూరాన నున్నచోఁ గాల్పలేదు;
దూరమున నున్న హృదయవస్తువునుగూడ
మన్మథాగ్ని దహించెడు; మాయయేమొ?

సొజముగ రోగ మొకట నౌషధము నొకటఁ
గలుగుచుండును; చిత్రమో చెలువలందు
వలపు వెరవేఁకి గలిగించువారు వారె
దానిఁ దగ్గింపఁగా నౌషధమును వారె.

ఎదురుచూచుచుండి రిన్నాళ్లు నన్నాళ్లు
కనక నెల్లవారి నడుగుచుండ్రి;
వచ్చుజూడ లేక వెచ్చుచు తలిదండ్రు
లెల్ల దైవములకు నిడిరి కొలుపు.

మి ం చు ప ల్లె

శకునపక్షిగాని, స్వరవేదిఁ, జేత్రాలఁ
జెప్పువానిఁ, బ్రశ్నఁ జెప్పువాని
అయిన కానివార లందఱు నడిగిరి
ఎవరివలన నగునొ యేమొ యనుచు.

కన్యజాతక మెట్టిదో కాని పెండ్లి
యైన మిథునత్వసౌభాగ్య మందలేదు;
మిథునరాశి నొకప్పుడు మెలఁగకయ య
వగ్రహంబును జేసె-నవగ్రహములు.

మగని పేరుఁ జెప్పుమా యని మోదుగు
రెమ్మఁబట్టి కూర్మికొమ్మ లెల్ల
మెల్లమెల్లఁదాఁకు మేలంబు లన్నవ
లాకు స్వప్నమందు రాకలయ్యె.

గజపతిక్షితివరుఁ డేలు కాలమందు
పెళ్ళు మంచు తురుష్కుల తళ్ళు వచ్చె;
విడిసె నీ యగ్రహారంబు వెలిపొలమున
నాయకుం డైన మన్నెసేనాని యొకఁడు.

మి ం చు ప ల్లె

ఎవరివలన నెటీంగునో యెఱుఁగ రాదు ;
ఎప్పుడు తనకంటఁ బడియెనో యెఱుఁకరాదు
ఏమి మేలొకో, కీడొకో యెఱుఁగరాదు :
మన్నె సేనాని యామెపై మరులుకొనియె.

లక్షణంబుగ నున్న బాలకినిఁ జూచి
మించుబలిమిని దాను హరించఁదలఁచె ;
బలిమి తనదంచు గర్వస్ఫంభరితుఁ డగుచు
దణియు మలకలకునుఁ దొక్కఁదలచె నపుడు.

మగఁడు నెడలేమి వేఁడి లో రగులుచుండ
వలచె త న్నొక్కఁ డనునట్టి వార్త వచ్చి
ఎదను సురిపెట్టి కలఁచుచు నెటీయఁ జేసె
నురులు పుంటిని నెరవిన యుప్పుఁబోలె.

ఏగడియనె న తనమగఁ డేఁగుదెంచు
నాసయనుజోతి యొకటియ యామె బ్రదుకు
దారి వెలిగించుచుండెను ; ధీరమతిని
వలపుటపసడి రాకుండ మెలఁగునామె.

మించుపల్లె

గాలికబు రొక్కటి హఠాత్తుగాఁగ వచ్చి
యాస జోతి నప్పుడ యార్పివైచె;
నాఁటినుండియు నెదనేమి నాఁటుకొనెనో
నోట మాటయు లేకుండ నుండు నామె.

మూగవోలె నింటి మూలమూలలలోన
నొదిగియుండెఁ మిగుల బెదురుచుండె;
బెదరుతోడ మిగుల బెంగయు మెండయ్యె
కన్ను వొంద దొక్క గడియ యామె.

ఎప్పు డెవరివలన నే కీడు మూఁడునో
యంచు కుంది కుంది యామె యంత
పేర్మిపోగు లెల్ల పిరిగొన్న బ్రదుకను
కడిదిబ్రాతాడు బ్రతుటిని పుడుకఁదలఁచె.

ఓరిమిని నింతకాల మ
హోరాత్రుల గడప నామె కునికి బరువుగాన్
నూరెల్ల మాటుమణిగిన
నోరాత్రిని మేనుఁదొఱఁగ నుద్ధియచేసెన్.

మి ం చు ప ల్లె

ఇంటిపెరటివెనుక నేతామునూతికి
పక్కకాలిదారిఁ బట్టి యామె
దారిచేసికొనుచుఁ దలపొలమున కంటు
కళ్ళమునకుఁ జేరె కడిమిమీఱ.

— పంచపాది —

కటికచీకటి, నడిరేయి, కాలిదారి
బ్రదుకువాఁడిమి నెఱుఁగనిపడఁతి యొంటి
నెట్టు లిలు వీడి యేఁగెనో యెఱుఁగ రాదు;
కంటివెలుఁగయి, యొడలికి కవచ మగుచు.
వేల్పె కాఁబోలు ముందఱ వెడలినాఁడు.

చుట్టు వెంట్లు పెట్టె చూపఱ కొకగడ్డి
మేటునాఁగ; లోన మేనితోడ
నుండి చిచ్చు నొకటనుం దరికొల్పెను
ఎట్టిగుండెదిటవో యెఱుఁగ గలమె?

నెట్టికసీల క్రొంబసిమి నిగ్గులు దేఱెడు నెమ్మొగంబునన్
బెట్టినబొట్టుతో, ముడియఁబెట్టిన క్రుమ్ముడితోడ మై బిగం
గట్టినచీరె, గుత్తమగు కంచెలతోడమ జిచ్చుఁజొచ్చె నీ
పుట్టున మానభంగమును బొందుటకన్నను చావెమేలునాన్.

మి ం చు ప ల్లె

భ ర్తనాడుట నాఁడు సై పకయకాదె
ఆల్ల సతి మున్ను యోగాగ్నియందు సుడిసె
భ ర్త నెఱుఁగమి సై మానభంగ మగుట
కోర్వ కీసతి యగ్గిలో నురికె నేఁడు.

తొలుతఁ దనకడనుండియే చెలువ వెడలెఁ
గాన కంచెలఁదక్క యాకన్నెరూప
మెల్ల లోఁగొనె శుచి. లోకమెల్లఁ దెలియ
నామె హృదయశుచిత్వమర్యాద రీతి.

ఆ స్థలమునందు గుండము నమరుచుండు
గుండమును చుట్టుగా నొకక్రొ త్తదైన
యూరు వెలసిన నీ కథ కొప్పునటుల
నదియు కంచిలి యనుపేర నలరుచుండు.

కన నీకథ 'కథ కంచికి

మన మింటికి' ననెడు మాట మఱపించును ; న

ప్పన యన్న మలదె దుఃఖ

మ్మును కష్టమునైన వార పూర్వపురీతిన్.

అణపఁగారాని వంత యావంత పైకి

తోపనీయక యా దంపతులు సతంబు

నతిథి కభ్యాగతికి నాశ్రితావళికిని

నిలువనీడలు పట్టుఁగొమ్మలును నైరి.

- ద్విపద -

శివపూజ ముగిసిన శీఘ్రంబ యప్ప

మంత్రియు సోమశర్మను దోడుకొనుచు

నట్టింటి కేఁగ నందఱకును నపుడ

భోజనంబులు సర్వమును సిద్ధమయ్యె.

మించుపల్లె

చేపట్టు గావించి చిగురరటాకు
నడిమి యీనియ పుచ్చి యొడికంబుగాక
పత్రభోజనములు పరగ వడ్డింప
పాత్రభోజనముగా భరితభోజనము
నప్పనమంత్రికి నమరగా నంత
శివమహాసంకల్పసిద్ధిగా నతడు

నాపోశనము లిచ్చి యందరు నపుడు
'శాంతి'ని పఠియింప సజ్జలింగమునకు
నై వేద్య మొసగి యందటితోడ నపుడు
సాబంతితోడ భోజనములు చేసె.

వేచిన కందిపప్పు నునువెన్నెలబోలినయన్న మప్పుడే
కాచిన యాలనేయి, కలగాయలఁ గూర్చిన దప్పళంబునన్
వాచవిపచ్చడుల్ పొగపువైచినకూరలు నిండుచంద్రుతోఁ
దూచగలట్టి క్రొంబెరుగుతోడను నప్పన వెట్టు నిచ్చలున్.

ఉప్పును చేదు తీపు పులు పొట్టియును నొగరైన చాలుగా
గుప్పలుగూరలైన యెలుకుంజకుకారెడు పప్పు ప్రాలునున్
లప్పలతోడ క్రొంబెరుగులం జిలువాలను, కమ్మ నేతులన్
అప్పన వెట్టుచో నరవయామెత సామెత పొల్లువోవదే!

చెప్పఁడుకాని మాట చెవిచేఁ దగుదానినకాని భ క్తిమైఁ
దప్పడు నొక్కపూట తనుదక్కిన వేలుపూజ; నీవి చేఁ
ద్రిప్పఁడునొక్కనాఁట నరుదెంచినయర్థులు లెక్కమించినన్
అప్పన పెట్టుచో నరవయామెత సామెత పొల్లువోవదే!

అప్పమంత్రియు భోజనానంతరమున
కొలువుసావడి నిష్టగోష్ఠిమై నిలచి
మానితరీతి తమ్మలములతోడ
దక్షిణ లిచ్చి యందఱఁ దన్పె నంత.

ఒంటిగానుండు నప్పనయొద్ద తనదు
లేమి సుంతైన తెలుపంగలేదు శర్మ;
ఇంగితజ్ఞుఁడుఁనైన మనీషిగాన
అప్పనయు హితమితోక్తుల నతని కనియె.

అర్తత్రాణ పరాయణత్వమును ధీరౌదార్యకార్యక్రియా
కర్తృత్వంబును శాంతసత్త్వమును దుర్గారతుకత్వంబు సం -
ప్రార్థింగాంచిన దానకుంజరుని ప్రాపుంబొంది జీవించనౌ
'కర్తవ్యమహదాశ్రయో' యనుచు వక్కాణింతు రార్యుల్ సభా!

మి ం చు ప ల్లె

వాకున మనమున, జేఁతల
నేకుఁడవై దాని నాశ్రయింపుము ; దానన్
చేకూరు సిరులు నీకు మ
హాకుము మహాదాశ్రయము తెఱం గదె సుమ్మీ !

ఫలముం బొందఁగ జేయుదైవము మనోవాక్కాయకర్మంబులన్
బలుయత్నంబు లొనర్చునేర్పరికి, సర్వం బర్థముం జేకుఱం
గలదద్దాన ; నెవండు కార్యములఁ జక్కం జేయునో వానిముం
గలఁ బర్వెత్తు నదృష్టలక్ష్మియను వాక్యంబొప్పు సత్యంబుగన్,
చాతకపక్షి డప్పిగొని చల్లనిచిన్నుకలు రెండో మూఁడో జీ
మూతముఁజేరి వేడ జలముం ఘనవృష్టిని నద్ది నించు ; నా
రీతి వదాన్యశేఖరు దరిద్రుఁడు స్వల్పమె గోరుచో నతం
డాతతసంపదాళి నిడునట్టిద సూ మహాదాశ్రయం బిలన్.

పారంబులేని యీ సం
సారాంబుధిఁ గడవఁదరమె చదురునికైనన్
దారాసుతపోషణకు ను
దారాశయు దానిఁజేరు దారినిఁ గనుమా

ఈవిధి మహాదాశ్రయమును
నేవిధమునై నఁ బొంది యీయెద్దడి నిన్
వే వీడునట్లు జతనము
తీవరముగఁ జేయు మవల దేఁవుడు లేఁడే?

అని వీడుకొలిపిన నాత డింటికిని
జని కొంతకాలంబు సంసార మెల్ల
జరిగెడునట్లుగా సంభార మెల్ల
చేరుటఁజూచి యచ్చెరువును బొందె.

"ఈవిధి మహాదాశ్రయమును
నేవిధమునైన పొందుమీ" వను నుడి సం
భావించి సోమశర్మయు
నావఁ దినిన మాడ్కి లోక నలమటఁ జెందున్.

కవితాధోరణి లేదు, సంస్కృతము శ్లోకంబేని స్పష్టంబుగా వివరించంగలశక్తి చాల దిఁక దీవించంగ నాశీస్సు బుక్కవగాహంబున నుండఁబోదు మృదువాక్యంబేని పల్కంగరాదు వదాన్యాశ్రయమెట్లుచిక్కుఁ దలక్రిందుం జేసి యోచించినన్.

నటుఁడైనన్, కవియైన, గాయఁకుడునైనన్ హాస్యగాఁడైన ను
త్కటతథ్యేతరవాదకుం డయినగాకన్ రాజసన్మాన మొ
క్కటఁ బొందంగ సమర్థుఁడెట్లగును చంకం జీర్ణపంచాంగ సం
పుటముం జేతిని చెంబుదాల్చు జడవిప్రుండెంతగాఁ చూచినన్.

ఏమి సేయుటకును దోచ కిరుగుపొరుగు
నెదురుగా నున్న పెద్దల కిందఱకును
అప్పనామాత్యఁ డాడినయట్టిదెల్ల
పూసగ్రుచ్చినరీతిని పొసఁగఁజెప్పె.

దానకుంజరుండు - దానకుంజరమన
గజముపేళ్ళు గాన గజము నొకట
నాశ్రయింప నీకు నఖిలసంపద లబ్బు
ననుచు నొక్కవృద్ధుఁ డపుడు చెప్పె.

జంతులందు మహీమయై చనెడు కరిని
నాశ్రయించుటయే మహదాశ్రయంబు
అనుచు తనకేమొ యందటికన్న తెలివి
గలుగునటు లిట్టు లటుచూచి పలికె నొకఁడు.

మి ం చు ప ల్లె

జంతులందు మహీమయై చనుఁగాక
కర మొకటి కల్గు నాశ్చర్యకరముగాగ
హస్తి దానంబు సేయు,విహస్తుఁ డేమి
చేయు, హస్తిని గొలుమనిచెప్పె నొకడు.

రెండుకాళ్ళుగలుగు బండలకన్నను
నాలుగుకాళ్ళు బసివి నాడె మెఱుఁగు;
ఐదుకాళ్ళుజంతు వంతకంఁటెను మేలు
కొలువుమేనుఁగు నని పలికె నొకడు.

నరులకును వానరులకుఁ గుంజరములకును
నేకరీతిగనుండు మస్తిష్క మనుచు
చెప్పగా వింటి నొకమాట చిన్న నాఁటి
తథ్యమని యనుభవుండగు దశమి పలికె.

స్వల్పమే యబ్బు నరులను నాశ్రయింప
ఏ కడను వానరంబు స్వాధీన మగునె?
అందలము నెక్కు సిరి నిచ్చు నంతలోన
కుంజరుని గొలువు మనుచు నొక్కొండు చెప్పె.

మించుపల్లె

నిజము చెప్పుచుంటి; నీదుసంగతియెల్ల
యెఱుకగలఁడుగాన నిట్టిరీతి
యప్పమంత్రి చెప్పె; నట్టుల నొకదాని
నాశ్రయింపు మనుచు ననియె నొకడు.

నరులంగాగాంచుచు నాశ్రయించుచును బిన్నంబెద్దయున్నాక నె
వ్వరిగుమ్మమునఁ గుంకుమం బసుపునొప్పందోరణాల్గట్టి యుం
తురు వారిండ్లకుఁబోయి వేఁడెడునుగేస్తుంగాని యాయర్థి ముం
దరుగు బెద్దమ పానకంపుఁ బుడ్కై యాచించుచో నడ్డమై.

వానరజాతిచెల్మి ధనవంతుఁడు నయ్యెను రాముఁ డట్టిచే
వానరనాథుఁడౌ దశరథాత్మజు కబ్బినయబ్బుఁగాక, ఆ
వానరమైన నెంతయు నవారితరీతిని చంచలాత్మ లే
వా నరచేష్ట లింకఁ గొలువంగలఁ డెట్టు లభీప్సితమ్ములొకై.

నరులఁగొలువంగ లేఁడు. వానరులనేని
చేరి యాచించి సుఖపడనేరఁ డంత
నప్పయామాత్యుఁ డాడినయటుల దాన
కుంజరుని నాశ్రయింపఁ జేకొనియె శర్మ.

ముగురురాయలందు మూఁడవవాఁ డైన

గజపతీంద్రు నేనుగలు వసించు

తోటలోన నొక్కతోరంపుదానిని

నాశ్రయించు నాతఁ డన్వహాంబు.

ఆయవారమునకు ముందు నచటి కేఁగి

తిథియు వారంబు నక్షత్రవిధులఁ దెలిపి

యోగకరణంబులును విశేషోపరాగ

కర్మకాండనుగూడ నేకరువు వెట్టు.

ఎంతకాలమొ యిటు లాశ్రయించుచున్న

వింత గాన్పింపలే దిసుమంతయైన

విసువు జనియింపఁ దొడఁగె నవ్విభునకును

నైన వీడంగలేఁ డట్టి యాశ్రయంబు.

మించుపల్లె

అంతయొ యింతయో మెదడునందున తెల్వియగల్గెనేని యీ
వింతతెఱంగు టూహ్రయపువేదురు గొందురె ప్రాణికోటి న
త్యంతసమున్నతస్థితిని నందు మనుష్యుల వీడి కోఁతులన్
జంతుల నూహ్రయింతురఁటె సంచలబుద్ధిని నెట్టి ఛాందసుల్.

పూనికతోడ నాతఁ డొకప్రొద్దును ఖాయక నావటమ్ములో
నేనిక నూహ్రయింప తనకెందును లాభము లేకపోవఁగా
నేనిక నూహ్రయింపఁ దుద కింతయు నూహ్రమ మిట్లుగా గజ
స్నానమువోలెనెంతయు వృథాగతినయ్యె నటంచు నెంచెడిన్.

ఒక్కనాఁ డంత పెన్మద మెక్కి గజము
కాలిగొలుసుల భూమి నగల్చి ప్రెంచి
ఎఱకలు గలట్టికొండనా నెసగ మెసగ
పఱచివచ్చెను ప్రజలపై భద్రగజము.

అగ్రహారమంత హల్లోహలంబయి
తల్లడిల్లె నేనుగల్లరికిని
పాఱఁ డొక్కఁడొక్క పరువున బాఱుచు
రాజుగారి కెఱుఁగరాఁగఁ జెప్పె.

మించుపల్లె

గజపతియు దెలిసినంత తత్ క్షణమె దానిఁ
బట్టగా మావటీలను భటుల నంపె
సంభ్రమముతోడ వార లచ్చటకు వచ్చి
కట్టఁగా బట్టఁగా లేక యట్టె యుండి.

రోజురోజు తా నరుగునట్ల బాపఁడు
పోవ్రచుండ; "నేఁడు పోవ నీకు
ప్రాణహానిగలుగు నాలుబిడ్డలఁ జూడు"
మనుచు నచటివార లడ్డుపడఁగ.

వినియు వినననట్లు వెడలెడు విప్రుఁ జూచి
"ఇంతకును మేము, చేసెడిదేమి నీదు
కర్మ మెట్లున్న నట్లగుఁబొమ్మునీ"మ్మ
టన్న బాపఁడు వడివడి యరిగి ముందు.

నియతమౌ స్థానమందు నేనికను గాంచ
లేక నొకకొంతదవ్వున భీకరముగ
నెదురుపడుదాని నదరును బెదరు లేక
నెదురుకొనె బ్రాహ్మణుం డదె యద నటించు.

బ్రాహ్మణుని చూచెనో లేదొ భద్రగజము
రోషభీషణమైనట్టి రూప మడచి
సహజగంభీరరీతిఁ బ్రసన్న మగుచు
నలై గిఱునఁదిరుగుచు నతిరయమున.

పతిదినంబు తనకు పంచాంగమును జెప్ప
నట్టిచోట నగ్ర మగుచు నిలిచె
బాపఁడంత జెప్పెఁ బంచాంగమును; చెప్పి
నంతసేపు నేను గట్లుయుండె.

అదియ యదనుగాఁగ నా జేనిభటు లెల్ల
భద్రగజముఁ గట్టఁబట్టువడియె
మొదల తోఁక మడచి మూలమూలలపాఱు
పిరికిబంట్లు కిదియ వెరవుగాన.

అడ్డమాఁకలేక యౌద్ధత్యమును జూపు
నట్టివాని నెవరు పట్టలేరు;
శాంతవృత్తి నుండుసాధుల వేదల
నెదిరి పట్ట వీరు లెల్లవారు.

మి ం చు ప ల్లె

ఉక్కు తునకలైన పెక్కు రుబంట్లచేఁ
బట్టుపడనియట్టి భద్రగజము
"బడుగు బాపనాఁడు గడియలోఁ బట్టెను
చిత్ర"మంచు జనులు చెప్ప, రాజు.

సోమశర్మను బిలిపించి నేమ మడిగి
పల్లెకాపదలేక కాపాడితంచు
సంస్తుతింపఁగఁ బ్రాకృతజనుని యట్లు
యుక్తగతి మాని యిట్లు ప్రత్యుత్తరించె.

అప్పమంత్రి యాడినట్టులఁ జేసితి
నంతకాని యెఱుఁగ నన్యమయ్య
అనుచుఁ జెప్ప నప్పనను బిల్వఁబంపఁగా
రాజు పనుప నతఁడు ప్రాలె నచట.

నిజము; సోమశర్మ నిప్పచ్చరంబున
దోఁగుచుండ నాకుఁ దోచినట్లు
చెప్పఁ బట్టుదలను చెప్పినదాని, దే
వుని దలంచి చేయుచుండె నితఁడు.

మించుపల్లె

గజపతులు మీరు గాన మీగజమె గాన
ఎంతయో యోరిమిని న్రాశ్రయింపఁ జూచి
నితనిలేమినిఁ బోగొట్ట నెంచి తమదు
పాదసన్నిధిఁ జేర్చె నీపేదవాని.

అనుచు నప్పమంత్రి యూడిన నాపల్లె
సోమశర్మ కీయఁ జూచె రాజు
అప్పమంత్రి కాదె యంతయుఁజేసె నా
చేత యేమటంచుఁ జెప్పె నతఁడు.

గజపతియు బాపని యమాయికత్వమునకు
నెంతయును జాలినొందుచు నిట్టు లనియె :
ఇచ్చెదను పల్లె యప్పన కిపుడె, దాన
నెంత కావలెనో గ్రహియింపు మయ్య.

అనుచు నప్పమంత్రి కప్పుడె యాపల్లె
ధారవోసె, రాజదత్తమైన
దాని నప్పమంత్రిదగ్గఱ సగపాలు
ప్రీతి శర్మ దా పరిగ్రహించె.

తనకృతజ్ఞత మంత్రియప్పనకుఁ దెలుప
శర్మ యాపల్లె నెల్లను శాశ్వతముగ
నకరముగ నూరుగడపగా నప్పయాగ్ర
హారమనఁ జేసె నాచంద్రతారకముగ.

ఏనుగును వాశ్రయించి దా నింతసిరిని
బొందెగావున గజపతి భూమివిభుఁడు
నేనుఁ గెక్కించి కటక మూరేఁగఁ జేసి
సాగనంపెను దన్నిజస్థానమునకు.

పాలుపొంగినయట్లు బాపనియింట
శ్రీలుపొంగెను యశశ్శ్రీ నిండుకొనియె
సరిదీని వినఁ జెప్పఁ జదివిన వ్రాయఁ
గరుణించు శివుడు మంగళమహాశ్రీలు.

కపిలవాయి లింగమూర్తి
M. O. L.
ఆంధ్రోపన్యాసకుడు
[illegible]

తెలుగు పొలుపు

కాచినవాఁడనో యెరులు కాలిడకుండ నెడందవాకిలిన్
చూచినవాఁడనో యెఱుక సోదనదీవియఁ బుట్టుగుట్టులన్
నేచినవాడనో తెలివి నించెడు వేలుపుబాస పోకడల్
ఏ చదురైన లేక తలయెత్తినకైతకు నెట్టిపేరకో!

దినుసులందెల్ల మిగుల మెత్తనివి పూలు
పూల మెత్తన దిరిసెనపూవు జాతి
దిరిసెనలకన్న మెత్తన తెనుఁగుబాస
పొలుపు దెలిపితి నుడిపూల పూలకముగ.

మించుపల్లె - వ్యాఖ్య

—★—

ఉపోద్ఘాతము

ఈ పాఠ్యభాగ మైదుభాగములు:— 1 పల్లెవర్ణన. 2 సోమ శర్మ యుదంతము. 3 అప్పమంత్రివృత్తాంతము. 4 సోమశర్మ యప్ప మంత్రుల సమాగమము. 5 సోమశర్మ ఏనుఁగును నాశ్రయించి ఫల మునొందుట. 3 వ భాగమున 'కంచిలి' కథ పతివ్రతామాహాత్మ్య మునకు. 5 వ భాగమున 'కర్తవ్యో మహాద్రాశయః" అను కథ సూక్తికి లక్ష్యములను ప్రతిపాదించుచున్నవి. ఈ కథాసన్నివేశము జరిగినకాలము క్రీ.శ. 1440 ప్రాంతము. కథాఘట్టము కళింగదేశము (నేటి శ్రీకాకుళం జిల్లా) లోని సోంపేటయను నూరు. ఆప్రాంతమున వాడుకలోనున్న పలుకుబడి ఇందచ్చటచ్చట ప్రయుక్తమైనది.

గ్రంథాదిని 'శ్రీ' తో ప్రారంభించి, గ్రంథాంతము 'శ్రీ' తో ముగించుట తెనుఁగు కావ్యములలోని ప్రాచీన సంప్రదాయము. గ్రంథాంతమున లేకున్నను గ్రంథాదిని 'శ్రీ' తో ప్రారంభింపనివి నేటి నవ్యకవికృతులే కాన వచ్చుచున్నవి. కానితక్కిన ప్రాచీన సంప్రదా యానుసారులగు నవీనమహాకవుల కృతులలో నీ శ్రీకార ప్రారం భము పాటింపబడుచున్నది. "శ్రీ" ఏకాక్షర పదము. సంస్కృత సమమైనను సంస్కృతపద రహితమైన 'అచ్చ తెలుగు' కావ్యములలో కూచిమంచి తిమ్మన్నకవి మొదలగువారు, మంగళాచరణమునకై 'శ్రీ' కారమును సంజ్ఞావాచకముగ నుపయోగించి యీ సంప్రదా యము నిలిపి యున్నారు. కావ్యాంతమున 'శ్రీ' నిలుపుటకును, మంగళాశాసనము కొరకును, "మంగళమవో శ్రీ" వృత్తము ప్రయుక్తమైనది. ఈ పద్ధతి తొలుత తెనుఁగు సాహిత్యములో ప్రవేశ

పెట్టినది నన్నెచోడ మహాకవి. అతని కుమారసంభవము ననుసరించి కొందఱు మాత్రము యీ సంప్రదాయము పాటించిరి.

ఈ శ్రీకార సంప్రదాయమును గూర్చి విశేషముగ దెలుసు కొనదలచినవారు నారచించిన "ఉదాహారణ వాఙ్మయము" అను గ్రంథముఁ జూడ నగును.

పుడమి - వి. పృథివీ. ప్ర. చేడియ-వి- చేటికా, ప్ర, ఇది ప్రకృతిలో తరుణవయస్కలగు దాసీజనమునకు పేరైనను విక్రృతిలో (స్త్రీ) పర్యాయపదముగా ప్రయుక్తమైనది.

పేరు-హారము. సంస్కృతములో నొంటి పేటల హారమునకు ఏకసరము అని, మూఁడు పేటలహారమునకు "త్రిసరము" అని, అయిదు పేటల హారమునకు పంచసరము (ఇదియే తెనుగులో పన్న సరము బన్నసరము అయినది) అని వేఱ్వేరు పేళ్ళతో నొప్పును. తెనుఁగులో దీనిని బట్టియే హారముల కంతకు సామాన్యముగా 'పేరు' అని వచ్చినది. సరము శబ్దమునకు "సరి" తద్భవము - చూ. కంఠసరి-కంఠసరము. లాంగలీనది- దీనిని నేడు 'నాగావళి' అందురు.

పేరు- ప్రఖ్యాతి-ఇది 'పెర్' అను ద్రావిడ ధాతువు నుండి పుట్టినది. పెర్, పెర్, పెరి, ప్రై-ఇవి యన్నియు నీ ధాతువునకు సంబంధించినవి. ఇవి 'పెద్ద' అను నర్థముకూడ నిచ్చుచున్నవి. సాధారణముగా పెద్దవారే చిన్నవారికి పేరు పెట్టుదురు గావున 'పేరు' అనునది సంస్కృత భాషలోని 'నామము'నకు పర్యాయమైనది. పేరు అనునది అధికము అనునర్థమున పేరోడ- పేరురము మున్నగు పదములలో కన్పట్టును. పేరు రూపమే 'ప్రై' గా మారినది. 'పేరుకడగల్గునప్పన ప్రైగడబుగత' ప్రైగ్గడ= పేరు+కడ కడవరకు ప్రఖ్యాతికెక్కినవాఁడు అతఁడే ప్రైగ్గడ. దీని రూపాంతరము ప్రైగ్గడ. ఇది 'మంత్రికి' పర్యాపదముగా పూర్వము వాడుకలో నుండెను. ఏలయనగా ప్రసిద్ధికెక్కిన ప్రైగ్గడలలో మంత్రులు దండనాథులుగా నుండిరి. ధాతువు పేరు

కావున 'ప్రెగ్గడ' అని యుండుట యొప్పు. ప్రగ్గడ తప్పు; "క. దగ్గఱ. కొండెము సెప్పిన, ప్రెగ్గడపలుకులకు రాజుప్రియుండై" అనిభారతము.

పేరుకొను - పేర్కొను - అను శబ్దపల్లవ క్రియయు నీ రాతు సంబంధియే. జనతా - జనసమూహము యొక్క, అఖిలదుఃఖ = సమస్త దుఃఖములను, రుజా = రోగములను, అపహారమై = పోగొట్టు నదియై మించుపల్లె చెన్నారును, అని అన్వయము.

ఈ పద్యమున పల్లె యాణిముత్తెపు పేరుతో నెట్లు సరిపోల్చినది విపృతమైనది. వరుస ఇండ్లు ముత్యములు, కాలినడలు దారపుఁబోగులుగా నొకదానితో నొకటి పోలిక. పంటవలంతి = భూమి, లలంతి = హారము. ముత్తియము. వి. మౌక్తికము. ప్ర. ముత్తియము - ముత్తెము - ముత్యము రూపాంతరములు.

ఘర..... మాన = పాల తెలుపువంటి తెల్లదనము, సమ శీతలతా = పెచ్చుతగ్గులులేని చల్లదనము, లఘుతా = తేలికదనము, అచ్ఛతా = కల్మషములేమి. ఈ గుణములచే నొప్పునది 'వారి' శబ్దము క్లీబలింగముగాని, విశేషణములగు ఉపమాన, గుణోదార శబ్దములు క్లీబలింగములే. చెఱువు-కిరి అను కన్నడ పదమునుండి వచ్చినది, ఇక్లే, కివి-చెవి- కిళిగల్ - చిలుకలు మొదలైనవి. ఘటములు = కుండలు, మిన్నులు తజిగినట్లు = ఇదియొక జాతీయము. స్వచ్ఛమగు నీటిలో ఆకాశము ప్రతిబింబము స్పష్టముగా కన్పడును.

దేహధారకమునకు 'అన్నోదకములు' ముఖ్యములు. తా గ్రిగెడు నీటిని గూర్చి మన పూర్వులు మిక్కిలి జాగరూకత వహించిరి. ఈ క్రింది యాభాణము పైగుణములను వ్యక్తీరింపగలదు.

"సచ్ఛం సజ్జన చిత్తవత్ లఘుతరం దీనార్థివత్ శీతలం
పుత్రాలింగనవత్ తథైవ మధురం తద్బాల్యసంజర్పవత్
ఏలా శీరలవంగ పాటల లసత్కర్పూర కస్తూరికా
జాతీచంపక కేతకైస్సురభిళం పానీయమానీయతామ్."

తా॥ "మంచివాని మనస్సువలె నిష్కలంకమైనదియు, దీనుని కోరికవలె తేలికయైనదియు. కొమారుని యాలింగనమువలె చల్లనై నదనియు, ఆ కొమరుని వచ్చియురాని ముద్దుపలుకులవలె తీయనైన నదనియు; ఏలకులు, లవంగములు, పాటలి (కలిగొట్టుపూవు) విరజాజి సంపెగ మొదలగు పూలవలె సువాసనగల మంచినీటిని తెచ్చి పెట్టుము." పై పద్యములో రెండవ పాదములో ఉదార - చెలు వందల - అనుచో నుపసర్గయతి; గుణ + ఉత్ + ఆర - అని పదచ్ఛేదము.

సాధారణముగా మంచినీటిని నమృతరసముతో పోల్తురు.

2వ పుట

తెలుపగు = తెల్లనై నునుపుగానున్న, పారిగోడలు = ప్రహారీ గోడలు. ప్రహరి శబ్దభవము పారి. రాత్రివేళ ప్రహరిచుట్టు తిరుగుటయే "పారాయిచ్చుట."

* "ప్రతి గ్రామమునకుఁ బ్రాచీన కాలమునఁ బెద్ద ప్రహరి గోడ యుండెది. ఆ చిహ్నము లిపుడును తెలంగాణా ప్రాంతమగు నైజాము రాజ్యమునందును దత్తమండలములందును గాన్పించును. నైజాము రాజ్యమున ప్రహరీ లిపుడును సింహద్వారము పాణిద్వా రము కలిగి ద్వారముపై నుండెడు బురుజుపై 'నగరా' అను వాద్య విశేష ముండుటయు, రాత్రి గస్తీవాండ్రా ద్వారముల యందుండి గ్రామస్థులకు జాగ్రత్తఁ దెలుపుచుండుటయు నేఁటికిని గాననగును. ఉత్తర సర్కారులోని ప్రహరీలు నాశనములైనవి?

---

* క్రీ. శే. శ్రీ పెండ్యాల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు. భారతి 12 సం. 3వ సంచిక 439-443 పుటలు, "ఆంధ్ర దేశమునపై పిండా రిల దండయాత్రలు"

ప్రహరి తిరుగుట గ్రామ నగర రక్షణ కృత్యములలో నొకటి. చూ. భీమఖండము. "ప్రహరి చరింతు రెప్పుడును భైరవు లర్థనిశాగ మంబులన్" 1 ఆ.

మిద్దె=మేడ, మిద్దియ. మాడువు ఇవియన్నియు నొకదాని కొకటి రూపాంతరములు. పల్లెలయందు మిద్దెలింటి పైభాగమునకు కప్పునకు మధ్యనుండు ప్రదేశము. ఇది దారునిర్మిత గృహమని తెనుగునిఘంటువులలో గలదు. ముద్రికాశబ్దము మిద్దియ, వాస్తు శాస్త్రమున స్వస్తికములు, భువనేశ్వరములు మొదలగు వేర్వేరు రకముల యిండ్లు చెప్పబడినవి. ఆ యిండ్లపై నారకపు కట్టడమును తెలియఁజేయు నొక ముద్రికను నిర్మించెడివారు. అది సాధారణముగా పై యంతస్థునందే పైకి స్పష్టముగా కానుపించుటచేత సామాన్యములైన కట్టడము అన్నింటికి తెలుఁగున మిద్దెలు, మేడలు అని పేరు కలిగినది. స్వస్తికముద్ర 卐 ఇట్లుండును.

ఇట్టి ముద్రికలు గల యుంగరములకు ముద్దుటుంగరములని పేరువచ్చినది. ఇవియే'మిద్దియలు మట్టియలు, మట్టెలు' అని రూపాంతరముల నందినవి. 'మట్టియలు' కొంత కాలమునకు స్త్రీలు కాలి వ్రేళ్ళకు ధరించు నుంగరములకే పేరైనవి. 'పీరమద్దెలలు' మొదలగు పదము లీముద్రికా శబ్దమునకు సంబంధించినవి.

రచ్చపట్టు - రథ్యాపథము - పల్లెలలో రాజపథము నందుండు కొలువు సావడి.

తులసికోట - బిల్వము శివునికి ప్రీతియైనట్లు తులసి విష్ణువునకుఁ ప్రీతి. అయినను నద్వైత మతావలఁబనులగు స్మార్తుల యిండ్లయందు స్త్రీలు నిత్యము తులసిపూజ చేసెడివారు. దీనినిపెంచుటకు కోటవలె యిటుకతో, గచ్చుతో నొక యావరణము నిర్మింపఁజేసెడివారు. చెట్టుతోగూడ తమ యిచ్చవచ్చినకడ పూజసేయుటకు వీలగునట్లు ఇత్తడితో తులసి కోటలు నిర్మింపఁజేసెడువాగు.

"తులసి యింటనుంచువార్ని
తులసి పూజ చేయువార్ని
తులసి యందు భక్తియుంచి మెలగువారిని
తులసి చూచి మ్రొక్కువార్ని
తులసి యనుభవించువార్ని
తెలిసి నీవు వారిదిక్కు తొంగిచూడకూ."

అను వీపాట స్త్రీల సారస్వతములో ప్రఖ్యాతమైనది. దీనిని బట్టి ఇంటి తులసికోట యునికిని గ్రహింపవచ్చును. తులసి విషహారమును, రోగ నివాతకమును నగుటచేత మన పూర్వులు దీని నింట్లలో భద్రపరచి యుండెడివారనియు గ్రహింపనగును.

తులసికోటయుఁ గోషము లాలమందలున్.

తులసికోటయున్ + కోష్టములు + ఆలమందలున్, అని పదచ్ఛేదము.

కోష్టము - అనఁగా కోష్ఠాగారము, తినుబడి సంభారములు నిలువచేసెడిగది. కోష్ఠశబ్ద భవము కొట్టు. నేటికిని మనగృహములలో 'కొట్టుగది' యను నంతర్భాగమున తినుబడిద్రవ్యము లుండును. దీనిని రాజగృహములలో సంరక్షించువాఁడు కోష్ఠపాలకుడు. హిందీ భాషలో నున్న "కొత్వాలు" అనుపద మీ కోష్ఠపాలక శబ్దభవము. ఇది నేడు ప్రజారక్షణసేయు పోలీసువారి కనువర్తించుచున్నది. 'కోష్ఠాగారము' అను పదము కోష్ఠాగారవు - కొట్టారవు - కొట్టరు వుగా మాటినది. తిక్కన యింటిపేరు 'కొట్టరువు' వారని "కొట్టరువు కొమ్మనామాత్య కూర్మిసుతుఁడు, దీనజనత్రాణదానంబు తిక్కశారి" అని దశకుమార చరిత్రమున కలదు. తిక్కన పూర్వులు కోష్ఠాగార పరిపాలకులు. అంతియెకాని కొట్టరువు అన్నది పరిత్యేక గ్రామ నామము కాదు. ఆలమందలు - ఆవులమందలు, కలిమి నెలంత - లక్ష్మి.

గాదె = ధాన్యము నిలువచేసి యుంచెడు గది. బోదె - మిద్దె వేదనినాదము - వేదధ్వనులు హోమవేదిక - అగ్నిహోత్ర మున్న స్థలము, పాదు - పాదులు, బూద - పాలకుండ, పాదుక = పావకోళ్ళు.

వేరామని - నడివసంతకాలము, ఆమెతలు - విందులు, 'సీతా రామనుకొనుట' అనునది జాతీయము. తోఁటలు మిక్కిలి ప్రకృతి రంజకముగ నున్నవని భావము.

వలరాచవారు- ప్రాచీనకాలమున 'రాచవాఁడు' అను పదము ప్రయుక్తముకాదు. ఏక వ్యక్తిని తెలుపు నీ పదము బహువచనముగ

రాచవారనియే ప్రయుక్తము. ఇట్లే "దాయవారు" కుమారసంభవము 11-92) కోయిల రాచవారు (ఉత్తర హరివంశము.) "వల రాచవారు." అని నైషధమున ప్రయోగములు.

దీని ననుసరించి మనుచరిత్రమున "వలరాచవా రలికాముక ను వెట్ట గరగిన యలకనికరపుచోటు." (2-9) గలదు. కాని సర్వంకష వ్యాఖ్యానమున రాచవాడని యుండుటచే మనుచరిత్రమునుగూడ నట్లే ముద్రితమైనది. ఆనంద ముద్రణాలయపు నూతన మనుచరిత్ర ముద్రణమునపై ప్రాచీనసంప్రదాయము ననుసరించి రాచవారను సాధుపాఠము గలదు.

ధనుశరములు - ఈ సమాసను సరికాదని విమర్శకులువ్రాసిరి. ఇదిసరియైనదియే. సంస్కృతమునధనుశ్శబ్దము సకారాంత మొకటియు ఉకారాంత మొకటియు కలదు. రాఘవ పాండవీయమున (2-56) "అనుపమదివ్య విక్రమ సమగ్రుడు....అను పద్యవ్యాఖ్యలో 'ధనువును' అను శబ్దమును సాధించుచు "సోయందనురజనివక్రః" అను నైషధ ప్రయోగము నుదహరించి ముద్దరాజు రామన నీశబ్దయుదం తత్వమును సాధించియున్నాడు. నైషధములో మల్లినాథసూరి ఈ శ్లోక వ్యాఖ్యానమున (5-102) లో "అయంశబ్దః ఉకారోన్తోప్యస్తి" అని యీ శబ్దమును ప్రమాణీకరించినాడు.

కౌముదిలో జ్ఞానేంద్ర భిక్షువు తత్త్వబోధినీ వ్యాఖ్యానములో ఉణాది 1 పాదము 7 సూత్రము.

భృ, మృ, శీ, త్వా చరి, త్సరి, తని, ధని, మి, మస్ జిభ్య ఊ-ఇది క్రమముగా.

భరుః, మరుః, శయుః, తరుః, చరుః, త్సరుః, తనుః, ధనుః, మయుః, మర్ధుః అను నుకారాంత శబ్దములను సాధించును.

"ఇహ పూర్వచరిత్రచధనురితి ఉకారాన్తస్వకారాన్తోనా బోధ్యం." ధనుశరము ఁనునది తత్పమసమాసముగ బాలవ్యాకరణము తత్సమపరిచ్ఛేదమున 80, 40. సూత్రములచే సమర్థింపవచ్చును. "సాంతంబుల తుది సకారమునకు లోపంబు ఉవర్ణకేతరవిభక్తి పర

మగునపుడు 'పు'గాగమము బహుళముగా విహితము." కావున ధనువు+యొక్క ధను+యొక్క అని యేర్పడును. శరములతో సమసింపఁగా ధను+శరములు ధనుశరములు అయినది. ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రికటితమగు చంపూరామాయణమున • (3–102) 'ధనువంశం బది విష్ణు వంశమగు' అని యుండగా ప్రటయడుగున 'ఇది ధనుర్వంశమున కప్రయోగము' అని వ్రాయబడినది. ఇది సుప్రయోగమే యని సమర్థించి వై విషయమును పాఠభేదవిమర్శనము అను శీర్షిక క్రింద ఆ. సా. ప. ప. లో బ్రహ్మశ్రీయుత దువ్వూరి వేంకటరమణశాస్త్రిలవారు విపులీకరించి యున్నారు. కావున సై సమాసము సరియైనదని విమర్శకులు గ్రహింతురుగాక !!

అల్లెన=వింటిత్రాడు.

మునుము - సర్వస్వము - నిధానము.

మన్మధుని ధనువునకు చెఱకులు, శరములకు తలిరులు లేక చిగుళ్ళు. వింటిత్రాటికి తుమ్మెదలు నిధానములైనట్లు చెఱకులు పొలములలోను. చిగుళ్లు మావిచెట్లయందును, తుమ్మెదలు పూఁదోఁటలలో నున్నవని క్రమాలంకారముగా చెప్పబడినవి.

లేవ పుట

కరవీరములు నాగలింగములు నీశ్వరునికి ప్రీతికరములగు పువ్వులు. నాగలింగపూవును గుఱించి వ. సు. రాయకవి చాటూక్తి యుదహరించిన నాస్వరూపము తెలియఁగలదు.

చ. పడగయుఁ బానవట్టమును స్ఫాటికలింగము నివ్వి మూఁడునున్
కడుకఠినంబు లేగతినిఁ గాఁగలవో సుకుమారమూర్తియౌ
మృదు నెఱిఁగింపదగ్గ వని సృష్టియొనర్చెను తమ్మిచూలి పు
ప్పొడి భసితంపుఁగమ్మవలపుల్ గల యీపువునాగలింగమున్.

• ఇది కార్వేటినగరసంస్థానమున కసవరాజుగారి కంకితముగా క్రీ. శ. 1700 ప్రాంతమున ఋగ్వేదికవి వేంకటాచలపతి కవిచే రచితమైనది. సంస్కృత భోజచంపువున కనువాదము.

నింబవృక్షము - వేపచెట్టు. గ్రామదేవత - గ్రామమును రక్షించు దేవత. ఈ గ్రామదేవతలు సాధారణముగ భర్తతో సహగమనము చేసిన స్త్రీలని చారిత్రక విమర్శకుల యభిప్రాయము. గ్రామదేవత శబ్దము గ్రౌను నిఘంటువు నందుతప్ప తక్కినవానిలో లేదు.

గ్రోలు + అమ్మ - గ్రోలమ్మ, పురులు = గ్రోలు పురులు = భాగ్యములు - గ్రోలమ్మ = భాగ్యదేవత. గ్రోలమ్మయైనది. రావివేప గచ్చుదిమ్మ - రాచబాట సాధారణముగ పల్లెమధ్యనుండి పోవును. ఆబాటయందు పల్లెమధ్య ఒకవేప ఒకరావిచెట్టు కలిపి నాటి అవి వృక్షములైనవెనుక దానియడుగున గచ్చుదిమ్మకట్టి. దానిపైననే యూరిపెద్దలు వ్యవహారములు తీర్చుచుందురు. దీనికంటియుండునది రచ్చరాయి. రచ్చ. రథ్యాశబ్దభవము. రథ్య అనగా వీథియందుండెడు పెద్దబండరాయి. ఇది నలుగురైదుగురు కూర్చొనుట కుపయోగించును.

బుగత - భుక్తశబ్దభవము. ఒకభూభాగమున నేకభోగముగా ననుభవించువాడు భుక్తశబ్దము, భోగికశబ్దముతో సంబంధించినది. ఇది చాల ప్రాచీనమైనపదము, భోగిక, బోగియ, బోయ అను రూపాంతరముల నందినది. 'కొలివాలభోగిక, మూలకూరభోగిక' 'వంగ్రిబోయూయ' మొదలగు పదములు ప్రాచీనశాసనముల కాన వచ్చును. ఈబోయలు బ్రాహ్మణులనుమాట మఱువరాదు.

మిత్తి. వి. మృత్యు ప్ర. సత్యము వి. సత్తెము. ప్ర కొత్తడి-స్త్రీ సమూహము. ముడి కిరీటమువంటిది. చూ. కుమారసంభవము. "శృంగార రాజ్యలక్ష్మికి ముడిగలపినగతి హంసతిలకంబు గబరి బూన్చి" (9 13) నాగమాంబయను నొక వనిత సహగమనము చేసినపు డామె పాతివ్రత్యమునకు ప్రమాణముగా నా మెకట్టిన పసుపుచీరెలో కొంతభాగము కాలిపోకుండ నుండిపోయెను. ఇట్లు కట్టినబట్టగాని, తొడిగిన రవికగాని, పెట్టిన నగలు గాని పూర్తిగా నిలుపుగాక, ఏస్వల్పమాత్రమైన శేషించినచో నది సహగమనముచేసిన పాతివ్రత్యమునకు లక్షణముగా నెన్నగును.

4వ పుట.

పఱపుటిండ్లు - బల్లపఱపుగా నేటవాలుగా నుండు పంచలుగల యిండ్లు, మిరపగుడ్డె = పెరళ్ళలో క్రొత్తగా నాఁటిన మిరియపుచేలు. చేనునకు బదులు గుడ్డె యని కళింగప్రాంతమున వాడుక. మిరియపుఁ గాయలు మనకుఁ గ్రొత్తవి; మన పూర్వులు మొదట కారమునకు మిరియములనే యుపయోగించెడివారు. ఇప్పటికి బాలెంతల కిచ్చు మిరియపుటుండలకు కారమనియే పేరు. ప్రస్తుతము మన ముపయోగించు కాయలు మిరియమునకు బదులుగా నుపయోగించుటచే వానికి మిరపకాయలని పేరువచ్చినది. ఇవి మొదట బుడుతకీచులు (పోర్చుగీసు) వారివలన దక్షిణ అమెరికాలోనున్న "చిల్లీ" అను ప్రదేశమునుండి మనదేశమునకు తీసికొనిరాబడినవి. ఇంగ్లీషు భాషలో మిరపకాయ "Chillis" అని పేరువచ్చుట కిదియే కారణము. ఇప్పటికిని దక్షిణదేశ నపిత్వకార్యములయందు మిరియములనే కారమున నుపయోగింతురు. మిరియంపుఁగాయ మిర్యపుఁగాయ, మిరపకాయ అని యీపదము వ్యవహారములో పెక్కు రూపము లందినది. ప్రతినిత్య ముపయోగపడు పదార్థము పేళ్ళకిట్టి రూపాంతరములు కల్గుట సహజమేకదా!

12, 13 పద్యములలో కూరగాయలఁగూర్చిన విశేషములు గలవు. నేడు శాకాహారప్రాధాన్యమును మనము గుర్తించుచున్న సంగతి యనుభవైక వేద్యమే. ఈ పద్యములనుగూర్చి పాడిపంటలు అను పత్రికలో వ్రాసిన వివరణము నిందు పొందుపఱచినాఁడను. తెనుఁగువారి యాహారములలో కూరగాయలు ప్రధానస్థాన మాక్రమించినవి. అందుచేతనే నానుడులలో కవుల కావ్యములలో చాటూక్తులలో కూరల ప్రస్తావన తఱచుగాఁ గాననగును.

ఊదా:-కండకు లేనిదురదబచ్చలికేల? కొయ్యతోటకూరకు కొడవలికి సిగ్గులేదు. కోయకపెరుగదుబచ్చలి. ఇత్యాదులు పరిశ్నతములు. కావ్యములనుండి యుదాహరణములు చూపుటకిచ్చట చోటులేదు. "తోట (కూటి?) కూరకు చంద్రహాసమున్ దెత్తురే" (పినవీరన శాకుంతలము

448)- 'కోయక పెరుగడు బచ్చలి, మేయక పాలీయదావు మేదిని లోనన్, ఈయక కీర్తులు వచ్చునె వేయేలా పొణుగుపాటి వేంకట మంత్రీ!' (సూరకవి వేంకటమంత్రి శతకము.) "గాని శుభకందకందకు లేని దూల బచ్చలికి నేలకల్గునో పరమ పురుష" సింహాద్రి నారసింహ శతకము. ఈత. దోస మూడురకములు. నూతిదోస, ములుదోస, నక్కదోస. తోటకూర ఆఱురకములు. ఎఱ్ఱ. నల్ల, ముండ్ల, పెరుగు, కొయ్య, చిలుక తోటకూర లనునవి.

కూరలను గూర్చి చాటువులు,

బ చ్చ లి

ఫుల్లసరోజనేత్ర యలపూతన చన్నుల చేదుద్రావినా
డల్ల దవాగ్ని ప్రమింగితివటంచును నిక్కెదవేల! తింత్రిణీ
పల్లవయుక్తమౌ నుడుకుబచ్చలిశాకము జొన్నకూటితో
మెల్లనయొక్కమద్ద దిగమ్రింగుము! నీపసకాననయ్యెడిన్.

ఆ దొం డ

భవణింతున్నిశైవతపరిమద దార్ఢ్యన్మోహినీ నీరభృ
చ్ఛ్యవమానామృత శకరాభ నవబీజపాంత రౌపమ్య స
ద్భవనాజాండకు షడ్రసప్లుతసముద్యత్ స్వాదుమత్ఖండకున్
అవితుంగోద్భవకాండకున్ పరిబలరేఖాఢొండ కాదొండకున్

నే దొం డ

ఆనొండ యున్న నేమగు
నే దొండలలోన మిగుల నెన్నికజూమ్మీ
లేదొండటంచు బలికెడు
నేవొండకు సాటిగలుగునే, శాకములన్.

ఈ రై పద్యములు చాటువులు.

ఆ గా క ర కా య

కేకికచాకచోచ్చయ పిక్కీర్ణమనోహరకేతక్రీదళ
స్వీకృత నూత్న సౌరభవిశేషముకంచెను మట్టిపండ్లచే
మైకొని ద్రావ్వుపోలుగల మాంసముతో పరిపక్వమైన యా
గాకరకాయకూర నవకమ్ముగు నామెత రాచవారికిన్.

—పై పద్యము కవిరాజు వత్సవాయి నీలాద్రిరాజుగారిది.

పుణ్యవతులగుసతులు స్నానము చేయుటకు వెళ్ళునపుడు పసుపు ముద్దను దీసికొని వెళ్ళుట విహితమైనకృత్యము. దేశ కాలపరిస్థితులు మాఱుటచే నీయాచారము నేడంతరించుచున్నను ప్రాచీనకాలమున తప్పక నున్నట్లు ఖడ్గతిక్కన రణభూమినుండిపాఱివచ్చి స్నానమునకు బోయినపుడు నాడువారికివలె పసుపుముద్ద లుంచినకథ స్పష్టపఱచుచున్నది.

నూతిపళ్ళెము=నూతిచుట్టును గచ్చుతోకట్టి యుండెడుభాగము చివరపళ్ళెమువలె నెత్తుగా అంచు కట్టియుండును గాన నా పేరు వచ్చినది.

పరివలయను - పళ్ళియరము - పళ్లెము అని శబ్దమూపావ తారము, పళ్లెము తద్భవము. నిమ్మ, దబ్బ చెట్లకు నీ రత్యధికముగ కావలయును. గాన నూతిదగ్గఱ నీ చెట్లను పెంచెదరు.

ఆనలు = చివుళ్ళు, బాలగులు = మగపిల్లలు, ఆడపిల్లలు. బాలకీ+లు=బాలకులు, బాలకుఁడు+లు=బాలకులు.

౬వ పు ట

బూద=పాలకుండ, సొమ్ములు. పశువులు. (ఇది విశాఖ. గంజాముజిల్లాలలోని మాండలికము.) పులు-గడ్డి బొద్దులు=మోపులు. బక్కలు-పశువులు-(ఇదియును మాండలికమే.)

దుక్కిపదను—దుక్కి వర్షము కురియఁగనే నేల దున్నుటకు పీలుకలుగును.

బంగారుతీగెలు - శ్రేష్ఠమైన యొక ధాన్యరకము. పేల పాటలు - నాయకుని సంబోధనతో జానపదులు పాడుపాటలు.

కడవ - కటాహశబ్దభవమగుట సరికాదు. కడు+వా=కడువ. కడు=పెద్ద. వా=నోరు పెద్దనోరుగల పాత్రము - (దేశ్యము.)

6వ పుట.

ఉప్పుతోఁగూడ తొమ్మిది, ఉప్పుతోఁగూడ నిత్యజీవితమున కుప యోగించు తొమ్మిది వస్తువులు, "పటం ఘటం జలం కాష్ఠం తండుల మ్నైలమేవచ శాకమగ్ని సమాయుక్తం లవణం నవసంయుతమ్."

1 పటము=గుడ్డ. 2 ఘటము=కుండ. 3 జలము=నీరు. 4 కాష్ఠము=కట్టె. 5 తండులము=బియ్యము, 6 తైలము=నూనె. 7 శాకము=కూర. 8 అగ్ని=నిప్పు, 9 లవణము=ఉప్పు. ఉప్పు చివరది గావున మొదటికి వచ్చినది. వీనిలో మొదట పప్పులేదు. తరువాత యాహార పదార్థములలోనికి వచ్చినది కావుననే "ఉప్పుతో తొమ్మిది, పప్పుతోపది," అనుసామెత ఏర్పడినది.

కైవంపు—చేతివంపు. నీరుకావి=తడిపినీడలో నారవేయుచు చాకలివానికి వేయనిబట్టలు. మడుగులు అనగా సరస్సులని వేఱొక యర్థము.

పంచయజ్ఞములు. 1 సంధ్యావందనము, 2 పిత్రతర్పణము 3 అగ్నిహోత్రము, 4 వైశ్వదేవము, 5 భూతబలి.

7వ పుట.

తెల్లకాటుక=నేఁడు మొగమునకు బూసికొను Face Powder నకు బదులుపయోగింపబడినది. నల్లకాటుక కండ్లకు, తెల్లకాటుక మొగమున కుపయోగింతురు.

మంచు జిలుఁగు వలువలు=మంచుపొరలవలె తెల్లని, సన్నని బట్టలు. పడుగుపేక=నేయుటకుముందుసరిచేసిననూలు. గువ్వయంచు=పావురములు చిత్రించిన అంచుగలకోక, చీర. ప్రత్యేకముగా స్త్రీలు

ధరించు వస్త్రములకు కోకలని పేరు. చీర అనునది రెండుకప్పుడు మగవారుగూడ ధరించునది.

కొమిరె. కుమారీశబ్దభవము

ఐదువు=అయిదువ. దీనికి శబ్దరత్నాకరమున అయిదువెన్నెల గలది యని యుత్పత్తిగలదు. అది సరికాదు. ఇది సంస్కృతమున 'అవిధవా' శబ్దభవము.

౮౨ పుట.

పాతర=భూమిలో ధాన్యము నిలువచేసి యుండెడుచోటు డంపకపుఁజాగ్రిలు=దంపుడుబియ్యము మజ్జిగలు ఇవియైదువిధములు.

1. ఘోలము=నీరుచేర్చకుండచేసినది
2. మథితము=ఒకవంతు నీరుచేర్చినది
3. ఉదశ్విత్తు=సగమువంతు నీరుచేర్చినది
4. తక్రము=నాలుగువంతులు నీరుచేర్చినది
5. ఛచ్ఛికా=పలుచనిది

౮౩ పుట.

మథిత. మథిహ - మథియ, మజిహ - మజిగా=మజ్జిగ, అని రూపాంతారము, చల్ల దండాహతమైనది. అనగా కవ్వముతో చిలుక బడినది. మజ్జిగలలోనిదియే శ్రేష్ఠము. కావుననే 'మజ్జిగనుబోలు మందేది ముజ్జగమున' అను లోకోక్తి యేర్పడినది.

కషాయపానీయము=కాఫి, తేనీరు మొదలగు పానీయములు

మంచినీరు=మంచుకలిపినీరు (Ice Water)

కుడినీరు=మంచినీరు.

రంగునీరు=Aerated Waters

10వ పుట

ఉడుపులు = బట్టలు.

అంగవస్త్రము = గావంచా. జమిలినేత = రెండుపోగుల నూలుతో నేత. జన్నిగట్టు = బ్రాహ్మణుడు.

మీసము = శ్మశ్రుశబ్దభవము.

11వ పుట

మక్కా = అటపపుపొట్టు, బంకకలిపిచేయు పదార్థము. చెడాపులు = చెప్పులు. సాకిరి = సాఫీ, ఆకుక్కా = హృదయము.

కళ్ళువాడు = కళ్ళలమ్మువాడు. కరవాక = కోమటి. సముద్ర తీరమునకు కొంచెము దగ్గఱగా నున్న పల్లెలోని కోమటి.

12వ పుట

ఇల్లరి = ఇంటిపన్ను. పుల్లరి = గడ్డిపన్ను.

ప్రోదిగల = బాగుగా పెరిగిన, కురుళ్ళు = నాలుగు వైపుల కట్టినవి.

13వ పుట

దోరసి = చేతికత్తి.

గడి = ఊరిచివర, తొలికట్టడిచేతులు = ప్రాచీన ధర్మాను సారములగు పనులు.

14వ పుట

అడిత్రావుడు = అధికతృష్ణ = వేసవి. కిత్తు = అగ్ని, నంటు నడరు = అంటుకొనునాపద.

పలికెపెళ్ళరలు = చల్లనిగాలులు, తెలినుడులు = అచ్చతెనుగు మాటలు. తొలినుడులు = సంస్కృతపు మాటలు.

బారాబిలావతీలు =ఊరికి నియతముగా నుండు పండ్రెండుగురు మనుష్యులు. వీరినే ఆయగాండ్రని యందురు. వీరు వంశక్రమానుగతముగా నాయా పనులను నిర్వహింతురు.

1. కరణము **2.** రెడ్డి **3.** నంబి (దేవాలయములో పూజారి) **4.** పురోహితుడు **5.** చాకలి **6.** మంగలి **7.** కమ్మరి **8.** కుమ్మరి **9.** మాల **10.** మాదిగ **11.** తలారి **12.** బారిక

"పన్నెండు ఆయగాండ్లు గ్రామసంబంధులు. వీండ్లపుద్యోగాలు పిడిద రంపిడీల నుండి వస్తున్నది. వీండ్లను కర్ణాటకములో ఆయగాండ్లు అనేది. మొగలాయి లెక్కల్లో బారాబలవతీ అంటున్నారు. (మెకంజీ సంపుటములు **15-6-8 10** వ భాగము పుట **3-4**)

జాతికట్టు ఆయగాండ్ల వివరం, వచనస్థమైన లక్షణమ్
పురోహితో లేఖకశ్చ, దేవల్కద్వయమేవచ
అయఃకారీ వర్ధకీచ క్షురీచ రజకస్తథా
పాదజఃపదవిజ్ఞేయః అంత్యజాతి సమద్వయం
ఏతేద్వాదశ సీమస్థాః పరస్పరనిరోపకాః

1. పురోహితః - పురోహితుడు
2. లేఖక - లెక్కల్రాసేవాడు. కరణము.
3. దేవల్కద్వయ - నంబి
4. - తమ్మళవాడు
5. అయఃకార - కమ్మరవాడు
6. వర్ధకీ - వడ్రంగి
7. క్షురీ - మంగలివాడు
8. రజక - చాకలివాడు
9. పాదజః - పొలిమేర కాపు అయిన రెడ్డిపేరు.
10. పదవిజ్ఞేయః -తలారివాడు, బోయ, ముత్తరాజువాడు.
11. అంత్యజాతి ద్వయం - వెట్టివాడు
12. దోహిరి - మాదిగవాడు

ద్వాదశసీమస్థా = పన్నిద్దఱు ఆయగాండ్లు కమలాపురం కయిఫీయతు L. R. 1 (Page 94–5)

ఆపల్లె - అడలడివో = అలజడులు లేకుండ. బారాబలావతీ పతి యుండుటచే, మేలందెడును = మేలు పొందును. మడి = పొలము, గుడి = దేవాలయము, బడి = పాఠశాల, గడి = పొలి మేర పేనియన్నింటను ప్రాచీన పద్ధతియే పాటింపబడును అని భావము.

పల్లెలలో పుష్టిగలిగిన భోజనము, పరిశ్రాంతమగు జీవనము, పయస్సునకుఁ దృప్తిగలిగించు పిహారము గలుగుటచే, పల్లెజలు పూర్ణాయుర్భాగ్యము ననుభవింతురు. ఇహలోకమున సౌఖ్యము, పరలోకమున నానందము పల్లెజీవితము ప్రసాదించును.

ఇష్టపూర్తము=సంస్కృతమున దీని రూపము ఇష్టాపూర్తమై సను తెనుఁగున నిష్టపూర్తమను రూపమేగలదు. క్రీస్తుశకము 1075 నాటి దీర్ఘాసి శాసనములో "మహిషమథన యిష్టపూర్తఫలము లెల్ల కాలంబును మెచ్చుతోడఁ దమకు నిచ్చుచుండు."

ఇష్టము అనగా అగ్నిహోత్రాది కర్మఫలములు. పూర్తములు అనగా చెఱువులు, నూతులు త్రవ్వించుట, దేవాలయ ప్రతిష్టాపన తోటలు నిర్మించుట మొదలైనవి.

15వ పుట.

అగ్రహారమనఁగా రాజుచే పన్ను గ్రహింపబడక బ్రాహ్మణులు నివసించుపల్లె.

౭

అకరము=అగ్రహారము, కరము అనఁగా పన్ను, అది లేనిది.

ఆయవారము=ఇంటింటికి వెళ్ళి ధియ్యముగాని ధాన్యముగాని యాచించుట.

పంచాంగము=తిథి, వార, నక్షత్ర, యోగ, కరణము లను నైదంగములు కలది.

16వ పుట

రోకలిమి = ధన సంపద, వాకలిమి = వాక్చాతుర్యము, చేకలిమి=హస్తలాఘవము. కలిమికీలు=ధనముసంపాదించు నేర్పు, పైకొలదులు=తనకుమించిన దారులు.

ఆదరువు=ఆధారము, పంచభిక్షు - తలచియున్న యైదిండ్లకు బోయి భిక్షఁ దెచ్చుట.

లోఁగిలివారు=ఇంటిలోనున్న వారు-పేదఱిమి - దారిద్ర్యము

పైకిపటారము లోలోటారము - పైకి పటహాము మొదలగు పెద్ద వాద్యములధ్వనులు, లోపల-(ఇంటిలో) లొటారము (లోష్టారవము) కుండపెంకుల ధ్వనులు. అనగా పైకి గొప్పగానుండి లోపల దరిద్రము ననుభవించుచుండుట.

17వ పుట

సుడులఁజాయ=మాట వనుసరించుట - భార్య భర్తమాట ననుసరించి నడవవలయును.

ఇంతి=ఇంటనుండు స్త్రీ; మడఁది=అడగిమడగి యుండునది- ఉగ్గలి=భయపడుస్వభావముగలది.

18వ పుట

పాయి=పాలుశబ్దమున కేకవచనము - ఇచ్చే రేయి- రేలు - వేయి-వ్రేలు - వ్రాయి - వ్రాలు. ఇదియే 'బాయి' అయినది. గుస్తరించును - సమాధానపఱచును.

కులపాలికామణి - కులస్త్రీలలో శ్రేష్ఠురాలు.

కింక=కినుక.

19వ పుట

నత్త నావ=కుటుంబములో చిన్నపిల్లలు, కొంచెము పెద్ద పిల్లలు, అంతకంటె పెద్దపిల్లలున్నప్పు డుపయోగించెడు జాతీయము ఆయతి=ఆదాయము.

ఉప్మలికను=దుఃఖమును, దుఃఖి=దుఃఖముగలవాడు.

20వ పుట

ప్రేకటి నిండుటాలు=పూర్ణగర్భిణియగు సతి. అట్టాకలు=బాధలు. ఆఅడి=సంకటము. తెంపుతీవియ=ధైర్యలత.

కోనేటినంచనీట=కోనేటియందు గల హంసోదకము. పగలు సూర్యకాంతిచేత తప్తమై రాత్రి చంద్రకాంతిచే చల్లగానుండునది.

అళికము=నుదురు, నెరవైన=ఒప్పుచున్న, ముత్తిరునీటి రేక=మూడువిభూతిరేఖలు, మూడు+తిరునీటి+రేకలు = ముత్తిరునీటిరేకలు, విభూతికి తిగునీఱు దేశ్యపదము.

21వ పుట

సంజెళ=చెంబు-ఈరెండప్రొద్దు= ప్రొద్దుటిపూట.

3

ఉత్తరతారము=ఉత్తరతీరము

నింటగాగ=నిండుగాగ

22వ పుట

దేహరంబు= దేవగృహము - దేవతార్చనగృహము

షట్కాలములు – అరుణోదయ, తపనోదయ, సంగవ, మధ్యాహ్న, సాయాహ్న, మర్ధనిశాసమయకాలములు.

కంభంబై = స్తంభమురీతిని, పదునాఱుపూజలను = షోడశోప చారములను, ముత్ + రస + ఆంగుఁడు = ఆనందరసమయమైన శృం రమగలవాఁడు, *కలుహారానీకము = కలువపూవుల సమూహము

శివపంచబ్రహ్మమంత్రిములు = సద్యోజాతాది మంత్రిములు. ఇవి యైదు నీశ్వరుని యైదు ముఖములనుండి పుట్టినవి.

శివపూజ = భోజనము-(శైవులపరిభాష)

23వ పుట

అప్పు = నీరు

సప్తసంతతి = సప్తసంతానములు.

తనయుఁడు, చెఱువును కావ్యం
బు నిధానము, గుడి, వనంబు, భూదేవస్థా
పనమును నీయేడును
జను శాస్త్రములందు సప్తసంతతులనఁగన్.

ప్రబంధలు = ప్రబంధరచయితలు, షకటపములు = వేయి న్నూట పదహారు గూపాయిలు ఇందులో ష.6, క-1, ట-1, ప-1, అనుసంఖ్యలను నాయాయక్షరములు తెలుపును. అవి చదివినపుడు చివరనుండి చదువవలెను. అప్పుడు 1116 అని యేర్పడును. (చూడుఁడు. ఆముక్తమాల్యద వే. వేంకటరాయశాస్త్రిగారి పీఠిక. 148 పుట.)

అస్మితాబుద్ధి - నే ననుభావము

24వ పుట

వడుగులు = ఉపనయనములు, వడుగులు = వటువులు, బ్రహ్మ చారులు.

మంతురులు = మంత్రులు

జనవుద్దు - అందరికి ముద్దుగొలుపు

---

*ఈపదవివరణమునుగూర్చి నా 'భాషాపరిశోధన - ప్రయోగ విశేషములు' అను గ్రంథము 14–20 పుటలు చూడుఁడు.

25వ పుట.

ఐపు=ఊనిక, సంగతి (మాండలికము)

26వ పుట.

నీలిగా సెన=అద్దముపై కప్పు నల్లనిబట్ట

తోరమగును - పెచ్చగును

వెఱవేకి=విరహజ్వరము. ఎగ్గతము=ఏకాంతము

27వ పుట

తలంపువెల్లి=భావప్రవాహము. పూపవయసు-అప్పుడే దాటిన లేతవయసు, వలపుసోఁకు=మన్మథభావము.

వెచ్చుచు=దుఃఖించుచు

28వ పుట.

శకునపక్షిగాని = శకునములను జూచి పలములను చెప్పువాని, స్వరవేది = నాడీస్వరూపము దెలిసినవానిని, చేఁ్రాలజెప్పువాని = చెయ్యి చూచి రేఖల ననుసరించి చెప్పువానిని, ప్రశ్నఁజెప్పువాని = ప్రస్తుతము గ్రహస్థితి ఏవిధమున నున్నది యని యడుగగ బదులు చెప్పువానిని.

తొమ్మిది గ్రహములు పంఁ్రడెండు రాసులలో తిరుగుచుండును. రాసులలో మిథునరాశి యొకటి - ఈమె జాతకములో నాగ్రహము లొకమారు నారాశిలోనికి రాలేదు. మిథునము = దంపతులు. అవ గ్రహము=అడ్డపెట్టుట.

ఈపద్యమున నవలాశబ్దవ్యుత్పత్తి చెప్పఁబడినది.

నవలాపదమునకు 'ణవలయా' అని ప్రాకృతరూపము. ఇది 'నవలతా' సంస్కృతశబ్దభవము. క్రొత్తగా పెండ్లియైనవధువును తోడి వారందఱుచేరి మోదుగు రెమ్మలతో"నీమగనిపేరేమి?నీమగనిపేరేమి" అని గట్టిగా స్పృశింపుచు నడుగు నొకవిధమైన యాటకు 'నవలయా' అని పేరు. అందు ముఖ్యమైనవారు స్త్రీలే కాన, 'నవలా'అనుపదము స్త్రీ పర్యాయముగా ప్రయుక్తమైన-నవలయా - తెనుఁగులో నవలా

అయినది, అంచుచేతనే నీదీర్ఘమునకు హ్రస్వము లేదని తెనుఁగు వ్యాకరణములలో తెలుపఁబడినది.

తళ్ళు = దాడులు. పెలిపొలము = ఊరిబయట పొలము

29వ పుట.

మరులుగొనుట = మోహముగొనుట

బాలకి = కన్యక - దణీ - సేనాని - మలకలకు = తప్పు దారులు

ఎడలేమి = దగ్గఱ లేకపోవుట, సురి - చూరకత్తి, ఉరులు పుంటిని = చిమురక్తము వైకి నుబుకుచున్న పుండువై, యుప్పువెట్టి నట్లు = ఉప్పునంటించినట్లు, ఎదను - హృదయమును, కలఁచుచు = సంక్షోభింపజేయుచు, నెఱియఁజేసెను = బాధపెట్టును.

వలపుటపసడి = వరపురుషునిచే మోహితయైన దను నపవాదము

30వ పుట.

గాలికబురు = వినికిడివలన తెలిసిని వృత్తాంతము.

కన్నువొందదు = నిద్రపోవదు

పేర్మిపోగులు = ప్రేమతంతువులు పిరిగొన్నగట్టిగా పెనిచినట్టి

బ్రదుకను కడిదిత్రాడు = జీవితమును రజ్జువును, పుటుకఁదలచె - త్రెంపఁదలఁచెను - అనగా జీవితేచ్ఛవదలి ప్రాణములు త్యజింప నిశ్చయించెను.

ఓరాత్రిని - ఒకానొకరాత్రిని. ఉద్దియసేసె = ఉద్యమించెను ప్రయత్నించెను.

31వ పుట.

తలపొలము = గ్రామ సరిహద్దులో నుండు పొలము, కళ్ళము = గడ్డి, ధాన్యము, పశువులుండుచోటు,

బ్రదుకువాడిమి = జీవితములోని కష్టములు

వెంటి = గడ్డిచుట్టలు

నెట్టికశీల = నైష్ఠికశీల = బ్రహ్మచారిణి

తికి

ర

32వ పుట.

అతిథులు = నియతముగా భోజనమునకు వచ్చువారు. అభ్యాగతులు = భోజనసమయమునకు ముందు హఠాత్తుగా వచ్చువారు.

శివపూజ = శివునిపూజ.

34వ పుట.

చేపట్టుగావించి = భోజనము చేయు స్థలమంతయు చేతితో తుడిచి శుభ్రముచేసి. పత్రభోజనము-ఆకులలో భోజనములు. పాత్రభోజనము బంగారు వెండి కంచు పాత్రలలో భోజనములు. భరితభోజనము = ఎనఁదగిన పదార్థములన్నియు మాఅడుగకుండ నొక్కమాఱుగా వడ్డించుకొను భోజనము, సజ్జలింగము = లింగధారులు ధరించులింగము సాబంతి = సహపంక్తి.

దప్పళము = కొంచెముపప్పుతో, గలకాయ = కలుపుగల ప్రులుసు. నిండు చంద్రుతోఁ దూచగలట్టి క్రొంబెరుగు = తెల్లని గడ్డ కట్టిన పెరుగు. భోజరాజు కాలమున కాళిదాసు "మహిళంచ శరచ్చంద్రచంద్రికాధవళందధి."అని యిట్టి పెరుగును శిఫారసుచేసినాఁడు

చేలు = చవులు = రుచులు. కుప్పలుగూరలై = సమృద్ధములై, ఒలుకఁజలుకా రెదు = పైపొరలులేక నిగనిగలాడు, పప్పుప్రాలు = పప్పు బియ్యము. లప్పలు = ముద్దలు. చిలువాలు = కొంచెము వేడిగనుండి త్రాగుటకు పీలుగనుంచెడిపాలు, అప్పమంత్రి అన్ని విధముల తృప్తియగునట్లుగా భోజనము పెట్టును అని భావము.

అరవయామెత - సగము నోటివిందు.

"అశ్నాఁకలఁబెట్టె దానరవ యామెత శాలికై వీటావళిన్."

(కళాపూర్ణోదయము)

35వ పుట.

ఇంగితజ్ఞుఁడు = మొగము చూడగనే మనసులోని భావమును గుర్తించువాఁడు. మనీషి = బుద్ధిమంతుఁడు.

ఆర్త = దీనులను, త్రాణ = రక్షించుటయందు. పరాయణత్వము = అరితేరియుండుట. ధీర = ధైర్యముతోను, ఉదార = ఔదార్యముతోడను కార్యక్రియా = కార్యములు కర్తృత్వము = నిర్వహించుట, శాంతసత్త్వము = ఉద్రేకములేని బలసంపద, దుర్గారక్షకత్వము = దుర్గమును సంరక్షించుట. ఇవి కలిగిన దానకుంజరుని = దానము చేయువారిలో శ్రేష్ఠుని, ప్రాపుబొందుము = అండజేరుము. కర్తవ్యమహాశ్రయో = గొప్పవారి నాశ్రయించుటయే కర్తవ్యము.

౬౬వ పుట.

నాకున = మాటలను, ఏకుఁడై = ఒకేభావముతో నుండువాఁడై దాని = దానముచేయువానిని, మఱాకుము = మఱవకుము.

చదురుఁడు = చతురుఁడు.

౭౭వ పుట.

ఎద్ధడి = దరిద్రావస్థ. జతనము = యత్నము, తీవరము = తీవ్రము సంభారము = భోజనాదికమునకు వలయు సమస్త వస్తువులు. ఇది అప్పమంత్రి గుప్తదానమును విశదీకరించును.

౭౯వ పుట.

విహస్తుఁడు = చెయ్యిలేనివాఁడు. చేతితో దానము చేయలేనివాఁడు.

బండలు = మూర్ఖులు. బసిపి - పశువు. ఐదుకాళ్ళజంతువు = ఏనుఁగు, ఏను + కాల్ - ఏనుఁగ అని రూపావతారము.

మస్తిష్కము = మెదఁడు, అనుభవుఁడు = అనుభవముగలవాఁడు, దశమి = తొంబదియేండ్లు దాఁటినవృద్ధుఁడు.

40వ పుట.

ఒక్కొండు=ఒకఁడు రూపాంతరము.

గేస్తు=గృహస్థు, అర్థి=యాచించువాఁడు, వానరము నివారింప వీలులేని చంచలాత్మగలది. లేవా నరచేష్టలు. లేపు+ఆనరచేష్టలు=అట్లు మానపులు చేయుపనులు అనగా వానరముల సహాయమున తమ కార్యములు నెఱవేర్చుకొనుట.

౫

41వ పుట.

ముగురురాయలు=అశ్వపతి నరపతి గజపతి అనువారు. వీరిలో అశ్వపతులు తురుష్కులు. నరపతులు విజయనగర సామ్రాజ్యాధీశులు, గజపతులు ఉత్కళదేశపు రాజులు, వీరు మువ్వురను జయించుటచే కృష్ణరాయనికి "మూరురాయరగండ" అను బిరుదము వచ్చినది. (మూరు - మువ్వురు) దానిని=ఏనుఁగును.

పంచాంగములోని అంగము లిట దెలుపఁబడినవి. ఉపరాగ కర్మకాండ=గ్రహణసమయములఁ జేయఁదగిన కర్మలు.

ఏకరువువెట్టు = ఒకేసారిగా చదువును.

42వ పుట.

వేదురు = వెట్టి.

ఆవటము - ఏనుఁగులుండెడి స్థలము, గజస్నానము = ఏనుఁగు స్నానము. ఏనుఁగు ఎంతసేపుండి నీటిలో స్నానము చేసినను సైకిరాగానే దుమ్మజల్లుకొనును. కాబట్టి స్నానము చేయుట వ్యర్థముగా చేయుపనుల కీ జాతీయ ముపయుక్తమగును.

ఎఱకలు = ఱెక్కలు, ఎసకమెసగ = విజృంభణమెప్పగా

హల్లోహాలంబయి = అల్లకల్లోలమై.

పాఱడు = బ్రాహ్మణుఁడు.

43వ పుట.

రోజురోజు = దినదినమును.

44వ పుట.

తోకమడచి = గొప్పయంతయు కట్టిపెట్టి.

అడ్డమాఁకలేక = అడ్డము + అఁకలేక - అడ్డము = ఆజ్ఞాపెట్టువారులేక.

ప్రాకృతజనుఁడు = అమాయికపు మనుష్యుడు.

45వ పుట.

పాలుపొంగినట్లుగ నైశ్వర్యము పెంపొందగా బ్రాహ్మణుఁడు సంపద ననుభవించెను.

ఈ గ్రంథమునగల వ్యాకరణచ్ఛందో విశేషములను నెఱుగ గోరువారు, నారచించిన 'ప్రయోగవిశేషములు - భాషాపరిశోధన' అను గ్రంథమును చూడనగును.

—:o:—

అనుబంధము

["అనగననగ నొక్క యగ్రహారంబులో, పాపఁడొకఁడు లేమి పాపుకొజకు, నేన్గు నాఁకలయించి యేనుఁగెక్కిన యంత, సిరినిబొందె దాని జెప్పువాఁడ"నని చెప్పిన పద్యక్పతి. ఇది కథ ఏమయినా, వాఙ్మయ మేతరగతికి చెందినా, స్వయంపోషణ కీనాడు సమస్త జనులు తల్లడిల్లిపోతూన్నపుడు, 'మించుపల్లె'లోని ఆదర్శ గృహం, కూరగాయల విషయమై మనము పూనవలసిన కార్యక్రమాన్ని చెవి కెక్కగవై పోషించగలదు.]

ఇది శ్రీ నిడుదవోలు వేంకట్రావు, ఎం. ఎ., మద్రాసు విశ్వ విద్యాలయాంధ్రోపన్యాసకులు వ్రాసినది. ఈ కథాస్థలం ఉత్తర విశాఖజిల్లా లాంగుల్యా నదీ ప్రాంతం. అక్కడి అగ్రహారం. స్వయం పోషకంగా నిత్య కళ్యాణంగా నిరాడంబర జీవనంతో మెలగేది. సొంపేట చేరువనున్న 'కంచిలి' అనే గ్రామాని కాపేరు ఎట్లువచ్చినదో కూడా చిన్న ఉపాఖ్యానముగా చెప్పబడింది. వ్రాసిన పద్యాలు ప్రసవుగా, తీరుగా కూడ నడిచాయి. 'పుట్టతేనియ పోలిక నిట్టలంపు దీయదనమున బాసల దీటు గనుక, నాటుపలుకుల లోపల నాడెమైన తెనుగు బాసయ మాకెల్ల తెలివునించు' అన్న విషయాన్ని ప్రతిధ్వనింప జేయడమే కాకుండా పల్లె ప్రాంతాలలో నింకను ప్రబలియున్న కొన్ని కొన్ని తెనుగు పదాల వాడుకను కవి తన ఈ కృతిలో పునఃప్రచారం చేశాడు.

కాని, ఏ గ్రంథమైనా ఒక స్థలం నిర్దేశాన్ని చేసినపుడు, అక్కడి వర్ణనల నివ్వడము సహజమే. ఆవర్ణనలో దేశకాల పాత్రల విషయాలు స్ఫుటముగా దెలియగలవు. అటువంటి నిరూపణను చేయలేనపుడు ఆ గ్రంథ రచనయే పేలవంగా ఉంటుంది కదా! ప్రస్తుతం ఈ మించుపల్లెలో అగ్రహారపు టిండ్లవాకిళ్ళ నుదహరిస్తూ కవి అక్కడి కూర పాములను ఎక్కువ ఆదర్శప్రాయంగా పర్ణించాడు. ఆ అగ్రహారంలో

"పైవరుస దీర్ఘికట్టిన పటపు టిండ్లు
పెరటిలోఁ గ్రొత్తనాఁటిన మిరపచేను
కంద, బచ్చలి, నీటి వంగలును, చేమ
పెండలను దుంపకూర మళ్ళుండు మెండు
కాకరయు బీర పొట్ల యాఁగాకరయును
దొండ యాదొండ నేదొండ మెండుకొనఁగ
దోస మూఁడు రకంబులు. తోఁటకూర
యాఱు రకములు నచ్చట నలరుచుండు
నూతి పళ్ళెంబు చెంగటిగోతి దరిని
నిమ్మలును దబ్బపండ్లును నిండియుండు."

నీటిలో నైసర్గికముగా వన్యజాతి కూరలకు అనుకూలత ఉండ బట్టి ఆగాకర, నేదొండ మొ॥వి కూడా ఉదహరించబడ్డాయి. అయిన ఇదొక ప్రాంతీయ స్వయంపోషక ప్రణాళిక కుదాహరణ కాగలదు. ఈనాడు అహర్నిశాదులు 'మనకు రక్షకాహారాలైన' "కూరపాదులను బెట్టండి" అని చేస్తున్న నినాదానికి పై విషయము కనువిప్పుకాగలదు. ప్రతి యిల్లు కూడా స్థానికముగా పెరిగే దొరికే కూరజాతులతో స్వయంసమృద్ధిగా నుండేది. లేనపుడు ప్రతి నిత్యము అవసరమయే అరటిపూకునకు, కరివేపాకునకు, నిమ్మకాయకు, సజ్జకూరకు ఆమడ దూరాననున్న పెద్ద గ్రామపు సంతకు పోవలసి ఉంటుందికదా. ఇంతకు ఇంట పెరిగిన కూరవస్తువుకు ఏదీ సాటిరాదు.

సంవత్సరము పొడవునా బచ్చలికూర దొరుకుతుంది. దాని నింతకూ కోస్తునేఉండాలి. దాని ననుసరించే 'కోయక పెరుగదు బచ్చలి మేయక పాలీయదావు మేదినిలోనన్' అన్నారు. అంతేకాదు పూర్వికులు వైదిక కార్యాలలో వంటలనుకూడ వివరిస్తూ, సర్వకాలాలలోను తేలికగా, చాలినంత సమృద్ధిగా (అంటే సమారాధనకు చాలినంత) దొరికే కూరలనే నిర్ణయించారు. వాటిలో బచ్చలి ఒకటికదా

అందుకనే 'బచ్చలి పదికూరల పెట్టు' అన్నారు. ప్రతి యింట మామిడి, బచ్చలి, నిమ్మ, కరివేపాకు ఉన్నప్పుడు కూరల దరిద్ర ముండదని మాధవాచార్యులు తన 'కాలమాధవములో' "జంబీరశ్యామనింబశ్చ చూతశ్చో సోదకీ తథా, గృహే యత్రవసంత్యత్రశాక హ్రైన్యం నవిద్యతే" అని ఆనాడు వ్రాసి ఉంచాడు. ఇంటి నీటివాడుకను దుర్వినియోగపరచి మురుగుడుగా నుండబెట్టినపుడు ఇంటనున్న వారికి దోమలు, ఈగలబాధ హెచ్చయి రోగాలు రాగలవు. మురుగునీటిని ఇప్పటి పట్నాలలోవలెనే కాల్వలద్వారా ఎక్కడకో దూరానికి తీసికొని పోవలసిన అగత్యము గ్రామములో లేదు. ఉన్న అవకాశాలు కూడా తక్కువేమో. ఎక్కడి నీటిని అక్కడనే మురగకుండా సద్వినియోగపరచే కార్యక్రమము చాల మెచ్చుకొన తగ్గదిగదా. నూతికి దగ్గరగా నిమ్మ, దబ్బచెట్లను నాటి పెంచినపుడు వాటికి ప్రత్యేకముగా నీరుపోయ నక్కరలేదు. ఇంటి వాడుక నీటిని నూతి పళ్ళెమునుండి వాటికి మరలించిన చాలు. అంతేకాదు. ఆ గ్రామములోని పెరట్ల చిన్న చిన్న అరలమాదిరిగా ముచ్చటగా మూడు కుర్చీలు వేయటానికైనా చోటులేని మూడుచదరలచోటు కాకుండా. విశాలమైనవిగా ఉన్నాయి. ఇప్పటికి ఇవి వాస్తవమే. పెద్దపెరడు-పెరటిలో పెద్ద బావి-బావికొక ఏతాము-ఏతాముతో నీరుతోడి పోయవలసిన ఆచారము ఉన్నప్పుడు అధమము ఒక పాతిక యెకరమైనా ఉండాలి. పెరటిలో యేతాము ఉన్నట్లు 'మించుపల్లెలో'

"ఇంటి పెరటి వెనుక నేతాము నూతికి
వ్రక్క కాలినడనుబట్టి"

కవి వ్రాయనే వ్రాశాడు. అంతటి పెరడుండబట్టె ఒకయింటనే ఎన్నో కూరలను పెంచపిలుండెను; కూరలకు 'మళ్లు'కూడ ఏర్పాటు.

దుంపకూరలలో కంద, చేమ, చెండలము, పెర్లు చిన్నవి వైనా కందపిలకను విధిగా పెంచే ఆచారము ఈనాటికి కన్పడుతుంది. 'పోలెలమ్మావాస్య'కు వరి దుబ్బును కందపిలకనుతెచ్చి

పూజించి, గౌరిపూజ చేసిన పిమ్మట, కందదుబ్బువలె సంసారము దుబ్బుకట్టాలని కోరుతూ ఆకంద మొక్కను పెరటిలో నాటుకుంటారు. పెరిగి, కాలం అయిపోగానే మొక్క చచ్చిపోయినా, దుంప భూమిలో నుంటుంది గనుక వర్షాలు తొలకరించగనే, ఆవికూడ మొలచి కల కలలాడుతూ వాటంతట నవి పెరుగుతవి.

దోస తోటకూరలలో రకాలున్నట్లు కూడ గుర్తించాడు. ప్రస్తుతము మనం చూస్తున్నది దోసలో పందిరదోస, మలుదోస, నక్కదోస. ఇకను పెద్దతోటకూర (తెలుపు, ఎరుపు రకాలు) మొక్క తోటకూర (లేక పెరుగు తోటకూర) ముళ్ళతోటకూర, కొయ్య తోటకూర, చిలుకతోటకూర, దొగ్గిలి మొదలైనవితోటకూర జాతులు. వీటిలో ముండ్లతోటకూర, చిలుకతోటకూర, ఇవి వన్యజాతులు. పిల్లో ఆరింటిని మాత్రమే పేర్కొనడములో ఒక విశేషము ఊహించవచ్చును. తోటకూర చాల ప్రధానమైన ఆకుకూర అని ఆనాటికే ప్రఖ్యాతిచెంది ఉండాలి. అంతేకాదు.

పెరళ్ళలో వేసుకొనదగు తోటకూర మొక్కలలో కొన్నిరకాలనే కాకుండా, వాటినే దఫదఫాలుగా కూడ చల్లడము అవసరము లేకపోతే ప్రతిదినము ఇంట వాడుకకు స్వచ్ఛమైన సజ్జకి ఆకు, కూడ, ఏలా దొరక గలదు? మాటకు కొయ్యతోటకూరను ఆకుల చిన్న రెబ్బలను చిదిమి చాల కాలము వాడుకుంటూ ఉండవచ్చును. మొక్కలు ముదరవు చావవు. ఇకను లేతదనములో ఊడదీసి వండక పోతే పెరుగుతోటకూర పెద్దతోటకూర మొక్కల కూడలు, ఆకులు. పీచెక్కి రుచిదప్పి వంటకు పీలులేకుండా ఉంటాయి. ఒక కుటుంబానికి 2, 3 పెరుగుతోటకూర మొక్కలు ఒకనాటికి చాలు. దీనినిబట్టి మొక్కలు ముదిరిపోకుండా నిత్యపు వాడుకకు పీలయినట్లు దఫదఫాలలో చల్లాలికదా. అయినా ఈపనికి కాలమానము. ఋతుధర్మము కొంతవరకు అడ్డు వస్తుంది. కొన్ని కొన్ని మాసాలలో పురుగుల బాధ విస్తారముగా నుంటుంది. వాటిని తట్టుకొని రావడము కష్టము. ఈ

సూత్రాన్ని అగ్రహారీకులు విధిగా గుర్తించి ఉండకపోతే తోటకూర లలో రకాల ప్రమేయమే వచ్చిఉండదు.

మిగిలిన ప్రాంతాలలో తరచు దొరకని కొత్తకూరల ప్రమేయము ఇందులో సూచించడము ఒక విశేషము. ఆగాకర, ఆదొండ, నేవొండ ఈ మూడును కూడ కొత్తవి. ఇవి **40–50** అంగుళాల వర్షపాతంగల కొండ ప్రాంతాలలో తొలకరితో మొలచి వర్షాకాలముతో మగిసి. మరలవచ్చే యేడున తొలకరించే కొండజాతికూరలు. ఇవి విశాఖజిల్లాలోను, గోదావరి మన్యప్రాంతములలోనూ దొరకగలవు. నడివర్షాకాలములో మిగిలిన రకాల కాయగూరలు పిరిగా దొరకనప్పుడు, చేదులేని ఆగాకర ఎంతో విలువగా నుంటుంది. ఆగాకర చిన్న ఉమ్మెత్తకాయవలె ఉండి చుట్టు ముళ్ళు మాదిరి గుబురులుంటాయి. తొక్క దళసరి. లోన గింజలు జాస్తి. పీటిని వేయించుకొనిగాని, పులుసు బెల్లము పెట్టుకొనిగాని తినే ఆచారము. ఇదే విధముగా నేదొండ. సాధారణముగా సాగులోనున్న పందిరిదొండ మాదిరి కాయలుండగలవు; కాని, పైన అప్పుడప్పుడు తెల్లని చారలు కనబడవచ్చును. లోపలి గుండ్రని గింజలు బెండగింజల మాదిరి ఉంటవి. ముదిరితే గింజలు పెంకుగట్టును. లేతనైనప్పుడు గింజలతో సహితము తినవచ్చును. ముఖ్యముగా వేపుడు కూరగానే ప్రచారములోనుంది. కూర కొక తియ్యని రుచి. లేతకాయలో గుజురెక్కువ. దొండకాయమాదిరిగానే ఇంచుమించు సంవత్సరము పొడవునా దీని కాయలు దొరకగలవు. అయినా ఇదికూడా ఆగాకర మాదిరి వర్షాకాలములో కొండలలో విపరీతముగా కాసి, వర్షాలు పోగానే తగ్గిపోతుంది. ఆదొండకూడ ఇటువంటిదే. ఆదొండను ఆకుదొండ అని కూడా పిలుస్తారు. దీనితీగమీద చిన్న ముళ్లుంటాయి. కాయలు నేరడి పిందెలవలె ఉంటాయి. లోని గుజురుకి చేదు కారణముకలిసిన రుచి. వరుగులుగా తినడముకూడ కలదు. ఇదికూడ ఒక వన్యజాతిదే.

ఈ కూరలు యిండ్ల పెరళ్ళలో ఎక్కువగా పెంచబడకపోయినా వాతావరణము అనుకూలించినపుడు పెంచదగినవి. చేరువనున్న

కొండలలో పుట్టి పెరిగి అప్రయత్నముగా చేతికందిన సద్యోఫలితాన్ని వినియోగించేటట్లు శ్రావణ, భాద్రపదాలలో విరివిగా అంగళ్ళలోనికి తెచ్చి అమ్మగలరు. ఈ కూర మొక్కలు ఇంకను అభివృద్ధిలేక దిగువ మెట్టలోనే ఉన్నాయి. ఇప్పుడు మనము తింటూన్న మంచిజాతి ధాన్యాలు పండ్లు, కాయలు అన్నికూడా ఒకప్పుడు మన్యస్థిలో నుండి వచ్చినవే. వాటి వాటి ఉపయోగాలను దెలుసుకొని మానవుడు తన బుద్ధి నుపయోగించి శాస్త్ర సహాయముతో ఆ జాతులనుంచి ఎన్నిక గల ఉపజాతులను తయారుజేశాడుగదా! అటువంటి తయారు చేతకు మన్యపు మొక్కజాతులు మన యింటి ఆవరణలో పెంపునకు వచ్చి నపుడే ఫలించగలదు. వెనుక నడివర్షాల ధాటికి నోర్చి మన కందు బడిలోనుండే కూరలు గనుక వీటిపై పరిశోధన ప్రచారముఅవసరము. సామర్లకోట గవర్నమెంటు ఫారమ్ములో ఆగాకర, నేతిగొండ పాదు లను విశాఖజిల్లానుంచి తెప్పించి కొంతపని చేశారు. ఆ గోదావరి డెల్టా ప్రాంతములో ఆగాకర వచ్చినట్లు నేదొండ రాలేదు. అయినా ఇటువంటి ఉపయోగకరమైన స్థానికశాఖ జాతులపై ఎక్కువ పరిశో ధన తోడిప్రచారము రాగలిగినపుడు ఫలితము రెండింతలు కాగలదు. ఇంటికి కావలసిన కూరలు పెంపున మనమిట్టి ఆదర్శాన్ని గుర్తించ డములో ముఖ్యముగా ఇప్పటి అవస్థనుబట్టి ఎంతైనా అవసరముంది. ఏ ఆహార సమస్యకయినా రక్తకాహారాల ప్రాధాన్యతను మరువ వీలు లేదుకదా!

ఈ విజ్ఞానాన్ని వాఙ్మయములో హత్తించి వ్రాసిన శ్రీ వెంకట రావుగారు ఎంతో ప్రశంసనీయులు.

గు. స. నా

('పాడి-పంటలు' అనే పత్రికనుండి)

మించుపల్లి - తెనుఁగు పొలుపు

రచయిత :— పితృపాదుల బహుళ ప్రాచీన తాళీదళసంపుట ప్రకర భాండాగారమున పుట్టిపెరిగిన ఆంధ్రభాషావేత్త.

శ్రీ నిడుదవోలు వేంకటరావు ఎం. ఏ.

సాహిత్యోద్యానములో స్వైరవిహారమొనర్చునపు డందు సరస దోహదమున పొలుపుగూర్చు దిక్కులనెల్ల వ్యాపించుచు మనస్సు నరికట్టు నొకానొక లతాంతపు రసప్రలుబ్ధుల నాకర్షించుచుండును, అది సౌరభముచేతనేగాక, వర్ణనాతీతమైన ఆకారవిశేషమున గూడ నట్టానికొక శోభగూర్చును. విద్యాకళోపాసకుల కారాధ్యమగును, అట్లే సత్కవికృత కావ్యములలో గూడ సకృత్తుగా సముద్రమథన మున పాలకడలిలో నుద్భవించిన సుధాకలశమువలె నొకానొకటి కవిజనో పాస్యమై తనరారును.

నేఁడట్టి మహాకావ్యమొకటి అజంతమై, సంగీతవాణికి శిరో భూషణమై, తెనుఁగు పొలుపు తెలుపునట్టిది, తెనుగుతల్లి ప్రసాదించి నది. అందలి యితివృత్తము పఠితలను పులకింపజేయును అట్టిది యెక్కడనున్నదో వెదకి కనుగొని యందాపాసించుటకుఁ బ్రోత్స హించును. పాశ్చాత్య నాగరక ప్రవాహ దుష్టమై భ్రష్టమై, బ్రహ్మ విద్యాజిగీషకు వేగుపుర్వై, భారతీయులను కేవల కుక్షింభరులను నాస్తికులనుగా నొనర్చి పాడుచేసిన కార్యనిధానమును సుష్ఠుపఱచి, భారత సంప్రదాయమును ప్రతిష్ఠించుట కొకయేడు గడువవలెనని కావ్య మాచరించును.

పుట సంఖ్యనుబట్టి చిన్న కావ్యమైనను, సద్భావ ప్రబోధమున మహాకావ్యమనఁదగియున్నది. ఇదిసకలసుగుణ సంపెంగ యనవచ్చును

దీని రచయిత మృదుమధుర పదసంభృతమైన యొక సమాధియందు నిమగ్నుఁడై దీనిని రచియించియుండును. ఁకాకున్న నిట్టి కృతి రచించుట సుకరముగాదు. ఈ మహాకవి తెనుఁగునాఁటఁపుట్టి, తెనుఁగు పదజాలమున పెరుగుచు, తెనుఁగు నుడికార భావమం దుపాసించు, తెనుఁగుతల్లి ముద్దుబిడ్డఁడు. ఈగ్రంథ మామూలమును రసగుళికవలె తనరారుచున్నది; కవి దీర్ఘాయుష్మంతుఁడై, తెనుఁగునకు వన్నెఁ బెట్టుగాక !

ఆ తెనుఁగు పొలుపును పాఠకులకు రుచిచూపుటకై కొన్ని పద్దెములిట నుదాహరించుచున్నాము. దీని రుచి యావద్గ్రంథమును చదువుటకు ప్రోత్సహించును.

తెనుఁగు తల్లి

తీరును దీయముం గలుగుతేట తెనుంగను పాలువోసినన్
కూరిన కూర్మిఁగన్న కొడుకుం బలె పెంచిన తెన్గుతల్లినిన్
గారవ మారఁగా నెడఁద గద్దియ కొల్పున మిన్కుఁబూలకై
వార మొనర్చి కైతకద లారతి నిచ్చెద నిండు వేడుకన్.
కానఁగ రాని పేర్మిఁ దన కమ్మనిపాలను రంగరించి పూఁ
దేనియ యుగ్గుఁబట్టి తమిదీరఁగ జాజుల తొట్లఁబెట్టి జో
జో ననుఁగన్న తండ్రియని జోడగుకోయిల పాటపాడుచున్
తానయి పెంచు నా తెనుఁగుతల్లినిఁ గొల్చెద నెల్ల వేళలన్.
కల్ల నిజంబుగాఁగఁ గనుకట్టుచు, తొమ్మిది చిల్లి బొందిలో
కల్లడిగాఁగ సించి తమకం బనునీటిని, మేని చేనిలో
పొల్లలడంచి, పెన్ను నురుప్రోవులనూర్చుచు, మారురూపులై
చెల్లని నాఁడెముల్ తిరుగఁజేసిరిచెల్లగ తెల్లుకైసరుల్.

తెనుఁగు కబ్బము

నిండుపెన్నెల తెలినిగ్గంత యొక్కచో
కరువునఁ బోసెడు గట్టితనము
పాలమున్నీటిపైఁ బడు నలలను దెచ్చి
గండము వొనరించు సిండుదనము
పలువన్నెరూపు రేకల నుట్టిపడునట్లు
చిత్తరువులు వ్రాయు చేవఁదనము
పిన్నవాఁకఁ జెలందు పెన్నురువంతయు
నొక్కరూపునఁ జేర్చు నొఱవుఁదనము

చూచనదియెల్ల నొక క్రొత్తసొగసుఁదోప
చూడనిది యట్ల చూపెడు సూటిదనము
తెనుఁగుమాటల నిమిడించు తెఱవుగనిన
వైసరుల కబ్బములు తొల్లి వాసి గాంచె.

తెనుఁగు భాస

తీరుతీయంబులై తేట తెల్లంబులై చెలువామునట్టి పల్కులమఱుంగు
ఆణిముత్తెంబులై యపరంజిమువ్వలై కనుపట్టువ్రాల చొక్కపు మెఱుంగు
ఉడివోని నుడువులై కడివోని తలఁపులై పోడిమిమించుకూర్పులతెఱంగు
చమత్కృతి కుదురులై చదురులకిరవులై పాటిల్లు తొంటికబ్బపుసోఱంగు
ప్రబంధనియపోలిక నిట్టలంపుఁ, దీయదనమున భాసలదీటు గనక
నాఁటుపలుకులలోపలనాడెమైన, తెనుఁగుభాసయమాకెల్ల తెలివినించు.

తెనుఁగు కైత

చదువనకొలఁదియు చవులూఱఁజేసెడు పలుకుచే పెట్టుపీనులకు విందు
నాఁటనకొలదియు న్మాటలకూరుపు నొడల గగుర్పాటు నొదవఁజేయు
తలఁపనకొలదియుఁ దెలివిపెల్లును నించి మఱుకువ జీకటిమాయఁ జేయు
ఎఱుఁగనకొలఁదియుఁదలఁపుతీపులనుంచిహాయిదానెదకు బెంపారఁజేయు

వెన్నెలం దేల్చినట్టుల విన్ను వాఁక, నీటఁ బ్రాల్చినయట్ల పన్నీరుజల్లి
కప్పురము గప్పినట్టుల గడనమీఱుఁ తీరుకల్గినదొకటిమా తెలుఁగు కైత.
ఈ గ్రంథము పేరు మించుపల్లె. దీనినిఁ జనువగా
Sweet Obern! loveliest village of the plain,
Where health & plenty cheered the labouring swain.

అను గోల్డుస్మిత్తు (Oliver Goldsmith) గ్రామవర్ణన ఆంగ్లవిద్యాధికులకు జ్ఞప్తికి రావచ్చును. ప్రాచీన సంప్రదాయ విశేషజ్ఞుల కది వసిష్ఠాశ్రమముపంటి వలె యెడఁదట్టును.

మేరీకార్లై, ఇట్టి నిష్కలుష గ్రామముకొఱకే యొక మల్టీ మిలియనేరును ప్రపంచమంతయు త్రిప్పినది. మించుపల్లిలోని కథ యిది:

అనఁగ ననఁగ నొక్క యగ్రహారంబులో, బాఁపడొకఁడు లేమి బాపుకొఱకు నేగ్గునాశ్రయించి యేనుఁగెక్కినంత, సిరినిఁబొందె దానిఁ జెప్పువాఁడ.

ఈ కథ రమణీయముగా ద్రాక్షపాకమున పరిసాదగుణ ప్రధానముగా వర్ణింపఁబడినది. కథాంత మిది:

ఏనుఁగును నాశ్రయించి దానంతసిరిని, బొందెగావున గజపతి భూమువిభుఁడు ఏనుగెక్కించి కటక మూరేఁగఁజేసి, సాగనంపెను. తన్నిజ స్థానమునకు.

పాలు పొంగినయట్లు బాపనియింట. శ్రీలుపొంగెను యళశ్రీ నిండు కొనియె సరిదీనివిని, చెప్ప, చదివినవ్రాయ, కరుణించుశివుఁడు మంగళమహాశ్రీలు.

ఈగ్రంథకర్త ఆంధ్రదేశమున బహుళాంధ్ర గ్రంథ సంపుటములను సేకరించి, ఆంధ్రభాషాయోషను పోషించిన సరస్వతీభవనమునఁ బుట్టి భాషాసేవా పరతంత్రుఁడై, ఆంగ్ల సారస్వతమున నారితేరిన సుప్రసిద్ధ యువకుఁడు శ్రీ నిడదవోలు వేంకటరావు, ఎం. ఏ., బి. యల్., మదార్సు విశ్వవిద్యాలయమున నాంధ్రోపాధ్యాయుఁడు,

—(మంజువాణి)

మించుపల్లె - తెలుఁగుపొలుపు

గ్రంథకర్త:- శ్రీ నిడుదవోలు వేంకటరావు యమ్. ఏ.

ఆంధ్రోపన్యాసకుఁడు — మద్రాసు విశ్వవిద్యాలయము.

కృష్ణాపత్రిక సం॥ 46 సంచిక 18, 26_4_1947.

గ్రంథకర్త భాషాపరిశోధనమున వన్నె కెక్కినవారు. ముఖ్యముగా శివకవులరచనలు వీరి కభిమానస్థానము. తెలుఁగు నుడికారము వీరికి వశంవదమైనది. ఈ గ్రంథమందలి తెలుగుపొలుపు - తెలుగునుడుల పొలపమును బుడికి పుచ్చుకొన్న అచ్చ తెనుగు కబ్బము. ఇందు తెనుగు తల్లి, తెలుగు కైసరి, తెలుగు కబ్బము, తెలుగుభాస పొగడు వడసెను. ఒడలెల్ల కన్నులుగా, చేతులుగా, ఎడందగా వీరికి తెలుఁగు తల్లి దర్శన మిచ్చినది. పలుకులఁ జెప్ప, చేతులనుబట్ట, తలంపులనిల్వరింపగా కొలఁదికి మీరునట్టి వెలుగుం బొడలెల్ల తెలుగుమాటలో కొలదికి తెచ్చినట్టి తెలుగు కైసరుల అన్నువ చేవను వీరిందు తలంపునకు తెచ్చిరి. చవిలేని బ్రబిమి పండ్లను చవులూరెడు నట్లుజేసి జగమంగడిలోతవిని వెల జాడనగా కవిచేసెడి తెలుగు కైసరుల కబ్బములలో వల్కు జవరాలి మెఱుంగు తుఱంగలించు నొడ్డాణపు వైడిమువ్వలమవ్వపుసవ్వడులు వీరిని పల్కరించును. తెనుగుదనమువై వీరికి గడిలేని వేరిమ.

మించుపల్లె యను రెండవ కావ్యము గజపతి సోమశర్మయను భాపనికగ్రహార మిచ్చిన కథ. పల్లెల ప్రశాంత జీవన మిందు కన్నుల గట్టును. నేటి నాగరకజీవనమునకు పట్టులైన ముఖ్యమగు తొల్లిటి పల్లెల అకృత్రిమ రామణీయకముపట్ల ఆస్థయు ఈ కబ్బమున అడుగడుగున చివురించుచుండును.

(B)

మెఱుగులీనంగ దోమినరాగిబిందియ భుజహేమలతికకుబూవు గాక కైవంపునున్న నీరాకవిమడుంగులు చేదమ్మి కొకవింత చెలువ మెసగ-పంచయజ్ఞములకు జటముదెచ్చు తలిరుబ్రాయంపు సోమిదమ్మల చాయపనుపు బూతలు, కొయ్యకాటుకనలుపులూ నిందు సాఱాత్కరించును. చేయమై కవ్వమున చెన్నదీయతీయ తీయనైన మజ్జిగతేట యేగాని అయూరివారు ఉడుకునీరములూ గంగునీళ్ళాబ్రాహ్మరు. మడిప్రత్తిమిడిచికదురన వడికినరాటంపునూలు పదనిడియలత్రొక్కుడు పలకనేత బట్టలగట్టుకొను ఆజాన పదులు, కంగకంగునుబరువు రొక్కమునేగాని ముద్దరబొమ్మలు, బొమ్మచీట్లూ ఒల్లరట! అప్పునేతలు సేయమి గొప్పకొరకు తప్పుదారులు త్రొక్కమి ముప్పుతరని త్రిప్పటలు లేనిమనుగడనొప్పు. ఆపల్లెజనులకుప్పుతోగూడ తొమ్మిదియు నుండి సంతుష్టికూర్చును. తుష్టిని దోషముగా నెంచు నేటియంత్ర నాగరికులు వేంకటరావుగారి మించుపల్లెలో ఒక్కగడియైన నుండ నొల్లరనుట నిక్కము. 'ధనుశరములు' వంటి ఒకటి రెండు దోషములున్ననూగ్రంథమంతయు ప్రతి పద్యమనోహరమైయున్నదనవచ్చును మరియు గొన్ని పద్యములు సూత్రప్రాయములై సుమతిశతకమును వేమన పద్యాలను మఱిపించుచున్నవి.

తెలుగునుడుల బెడగునడతల యొడికమువడి వడితనంబు నుడివోవని కూర్పు యీ గ్రంథమునందువలె మరొక్కచోఁగనరావన్న అతిశయోక్తికాదు.

శ్రీవత్స.

తెలుఁగు పొలుపు

★

తెలుఁగు తల్లి

తీరును తీయముం గలుగుతేట తెనుంగను పాలువోసి నన్
కూరిన కూర్మిఁ గన్నకొడుకుంబలె పెంచిన తెన్గుతల్లినిన్
గారవ మారఁగా నెడఁద గద్దియకొల్పున మిన్కుఁబూల కై
వార మొనర్చి కైతకద లారతి నిచ్చెద నిండువేడుకన్.

కానఁగరానిపేర్మిఁ దన కమ్మనిపాలను రంగరించి పూఁ
దేనియ యుగ్గుఁ బట్టి తమిదీరఁగ జాజుల తొట్లఁబెట్టి "జో
జో ననుఁ గన్నతండ్రి"యని జోడగుకోయిల పాటపాడుచున్
తానయి పెంచు నాతెనుఁగుతల్లినిఁ గొల్చెద నెల్లవేళలన్.

ఏయమఁ జూడఁగాఁ దలఁపు లెక్కటి చిక్కులదారి నేఁగఁగా
"నాయన!రార! తొల్లినుడి నంటులు సొంటులుఁగల్గు ప్రౌఁబడిన్
బోయితి" వంచు క్రొందెనుఁగు బువ్వను గబ్బపుపైఁడిగిన్నెలో
నేయమఁ బెట్టు నాయమకు నింతల నంతలఁ గేల్మొగిడ్చెదన్.

తెలుఁగు పొలుపు

వ్రాయలవెల్లఁబండి కయివ్రాలఁగ నేరుపుకూర్పుపోకడ
ల్వాయలవెల్ల నిండి దయివాఱఁగ మేటితలంపు రాసులన్
తీయని వాకిళు ల్వెలికిఁ దీసి యెసంగిన తెల్గుతల్లినిన్
తీయని కైతకానికలఁ దేపకుఁదేపకుఁ దెచ్చివ్రమొక్కెదన్.

ఒడలికుదుళ్ళలోన ననలొత్తిన పెన్నుసుకైన మొల్క. దా
కడకువ నెండ సీతునను గాలిని చూపుల సోఁకులందు నౌ
నిడుములఁ జెందకుండ తమినేచి తనర్పఁగ పూలు పిందియ
ల్పొడమఁగ వ్రానిగట్టితనముం గనఁజేసెడు తెల్గుతల్లియున్.

నెనసిన కూర్మిచేఁ జెమరు నెత్తురుఁగా నొడలెల్ల కన్నులై
యెనయఁగ పెంపుసేయ వొడలెల్లను చేఁతలుఁగాఁగ పేర్మిమై
నెనసినయట్లు నిల్వ నొడలెల్ల నెడందఁగఁ దోపఁజేయు నా
యనుఁగు తెనుంగుతల్లి తనియం గయిసేయుత తెల్గువారినిన్.

తెలుఁగు కైసరి

ఎడములనాఁగి పూదిమొన కించుకచోటిడరాక యొక్కటన్
కడలకు నొత్తి గాలివలె కంటికి నందక మింటిపోలికఁ
నిడివి వెడల్పులేని యొకనిండుతనర్పున నొప్పువేలుపుం
బొడవు లెఱుంగునట్టి నెఱపోఁడిమిఁ దెల్పిరి తెల్గుకైసరుల్.

పుణుకుల చెప్ప చేతలను బట్ట తలంపుల నిల్వరింపగా
కొలదికి మీఱుసట్టి వెలుగుంబొడవెల్ల తెనుంగుమాటలో
గొలదికిచ్చి మింటిమఱుంగు గలవేలుపుచేతలన్నియున్
గలుగగజేసి రీ తెనుగుగబ్బపుటద్దమునందు కైసరుల్.

లోచన వందు చూపులకు లోవెలిగానని వెల్గుదీవియన్
వాచను వందగా దెలుగువాకిట నెత్తినవారు కబ్బము
ల్వాచవి తేనెచే నెఱుకవల్లియ బూచిన పూవుసొత్తులన్
గ్రాచినవారు పల్కు చెలినోములపంటలు తెల్గుకైసరుల్.

కోయనునాటనుండి తన క్రొంజవు లెల్లను కొల్లగాగ మీ
కో యన కైత క్రొన్ననలకు న్నెలవౌ నెలమావిగున్నపై
కోయిలకైసరు ల్చివురుకుత్తుక నొత్తుచు బాడి రింపుగా
దేయన తీయనై వలపు దేనియ లూఱు తెనుంగుతోటలోన్.

ప్రాతయు గ్రొత్త మేలికలపంబుల గూర్చిన కొల్లబోతగా
చేతలలోన గల్గు గ్రొమ్మెఱుగుచేవలునించినవారు, మోమునై
వ్యాతలలోన గల్గు నెఱవంకలు దిద్దినవారు పుట్టుతో
ప్యాతకునూతనై సుతినిగూర్చెదువారు తెల్గుకైసరుల్.

ఊపిరితిత్తిచే నురువు లూదినవారలు మింటియింటికిన్
దాపున నిల్వగా దలపు దాపనుబెట్టినవారు డెందపుం
దోపిడికాని తుందుడుకు దూల్చినవారలు నెంపప్రోవులో
చేపినవారు కూరుముల చిక్కనిపాలను తెల్గుకైసరుల్.

మినుకుమినుక్కురంచు కొడి మిక్కిలి గట్టుచు మేనిగూటిలో
కునుకుబెడందకుండియను గూర్చిన నూనియ నూఁబొట్టులన్
మనుగడ జోతి డాలెసగనం జనద్రోసిరి నిండు వెల్గగా
మనుగడ పొత్తమెల్ల పలుమాఱులు విప్పిరి తెల్గుకైసరుల్.

కల్లనిజంబుగాగ గనుకట్టుచు తొమ్మిది చిల్లిబొందిలో
కల్లడిగాగ నించి తమకం బనునీటిని మేనిచేనిలో
పొల్లలడంచి పెన్నుసుర ప్రోవులనూర్చుచు మూఱురూపులై
చెల్లని నాణెముల్ తిరుగ జెల్లగజేసిరి తెల్గుకైసరుల్.

కుదురుగ మింటివీదియరుగుంబడి వేలుపు టొజ్జపజ్జలన్
కొదవడకుండగా నొడలికూర్పగు పొత్తములన్నెల్ల చక్కగా
జదివిన తెల్వినిగ్గు వెయి చాయల పాయలు వాఱునట్లుగా
నెదగుడితానదీవియల నెత్తినవారు తెలుంగుకైసరుల్.

గుత్తగగొంటి మొక్క యెడగూర్చినవానిని జూడ రండటం
చుత్తులయొత్తడిన్ మెఱుగు లొత్తగజూపుచు నెల్లుకైసరుల్
గుత్తపుగుట్టుచే నొడలి కూర్పునగల్గిన నూఱు రేకులన్
చిత్తరులెల్లనమ్ముదురు చెన్నుదలిర్ప తెసుంగుటంగడిన్.

చిత్తరులెల్ల వ్రాసి రఱచేతను గన్నులు గల్గుసట్లుగా
నుత్తుల నెల్లజెప్పి రస ముప్పయనంబుగ పూలపాన్పులన్
కత్తులబోనులో నమరికం గనజేసి రనుంగు చేతిచే
పొత్తులదారమున్ బ్రదుకుపూసలుగూర్చిరి తెల్లుకైసరుల్

ఒంటమి నింటరంపు నెదురొత్తుల నాడెడి కూర్మియాటలో
జంటతనపుసందడుల జాఱినసొమ్ము మెఱుంగుపెట్టుచున్
కంటుదసంబు వోవగ జగాజగితో కడవన్నె దెచ్చుచున్
దంటలుగాగ నీతెనుగు నాటను నిల్చిరి తెల్లుకైసరుల్.

మున్నుడిపెంపు లెల్ల మునుమున్నుడివోవనివేల్పుబాసలో
వన్నెలచిన్నెలం దెలుగువాడిక గాగ నొసర్చి రింపుగా
క్రొన్ననగొమ్మచేవ నొడగూర్చినవారలు మేలితెల్విచే
కన్నడగించువాని నెద కన్నడిగ జూపిరి తెల్లుకైసరుల్.

బ్రదుకను నెత్తపుం బలకపై తగుసారె లొడళ్ళ వాకిళుల్
గదియఁగ నన్నెపున్నెములుగా నొడఁగూర్చిన రెండునట్టులున్
పదిపదులైన వెన్నుసురు పండెము లొడ్డుచు మేనిపీఁటపై
పదిలపుజూద మాడు పరిపాటినిఁ దెల్పిరి తెల్గుకైసరుల్.

వలపులు నించునట్లు గలువ ల్వాదఁజల్లెడు పండువెన్నెలల్
వలపులునించి మేనిచలువంబునఁ దెమ్మెర లొప్పునట్టులన్
నిలుకడఁగల్గి క్రొమ్మెఱుఁగు నేలపయి న్నడయాడునట్టులన్
తెలుఁగునఁ జూటుకై తలను దీర్చినవారు తెలుంగుకైసరుల్.

మురువుగఁ గమ్మతావులు గములొక్కను తావులనుండి వచ్చి లేఁ
బొరలను ముద్దువెట్టి యెడ పుప్పొడి రాలిచి తీవకన్నెకున్
మెరవడి నెల్ల నించి మెలమెల్లఁగ నెల్లర మేలుకొల్పు తె
మ్మెరలు తెనుంగుతోఁట నెలయింపుఁగ నించిరి తెల్గుకైసరుల్.

దిరిసెనపూలపానుపుఁగఁ దేనియవాఁగుగ మంచుచల్వరా
యరఁగుగ పేర్మియూటలనునంటిన కాలువగాఁగఁ గబ్బపున్
సిరిజవరాలి సోయగపుచిన్నెలకు న్నెలవై నయట్లుగా
యరలఁగఁ జేసి రీ తెనుఁగునందున కైతల తెల్గుకైసరుల్.

సొన్నపు వన్నెదిన్నియల చుక్కలపూఁబొదరింటిలోపలన్
కన్నెమెఱుంగుటల్లికల గట్టితనంబున మించుత్రాళ్ళచేఁ
గ్రొన్నెలవంకకొమ్మలను గూర్చిన యుయ్యెలలోన మించుచా
ల్లొన్న తెఱంగుతోఁదళుతళుక్కని యూఁగెడు తెల్లుకై సరుల్

ఆనక వేలుపుం దేనియ తరితీపు
చవి యిట్టిదని చెప్పఁ జాలువారు
అంటక తొలుకారు టందంపు క్రొమ్మించు
తళు కిట్టద యటంచుఁ దెలుపువారు

చూడక యెల్లరఁ జొక్కించు మరుమించు
సొగ సిట్టిద యఁటంచుఁ జూపువారు
వినకయ చదలేటి వెల్లువలోపలి
జలజల యులివును దెలుపువారు

మూఁడురూపుల మొదలైన మొదటిరూపు
వలఁకువలు మించ నెదయను పలకమీద
చిత్తరువుత్రాయు వన్నువచేవవారు
తెనుఁగు కైసరులను దలఁపునకుఁ దెత్తు.

విలువఁగట్టినవారు వేల్పుటంగళ్ళలో
నిలవైన పొమ్మిది నెలలపంట
వెలుఁగఁ జేసినవారు వినువీటివీదిలో
కబ్బంబు లనియెడి కాగడాల
అలుఁగఁదీసినవారు తఱచైనకైత నా
దరమగు గందంబు తలఁపుసాన
మెఱుఁగుబెట్టినవారు మేలువేలుపుసొమ్ము
తరకటింపులమేలి యొరయికలసు
అలఁతి వఁలతిగ నిందునందులను లోన
వెలిని బయలున నెక్కటివెలుఁగు నెల్ల
పలుకులో నిల్వరింపఁగ వలఁతులైన
తెలుఁగు కైసరులను తలఁపులకుఁ దెత్తు.

ఆణిముత్యాలతో నలవేల్పు తేనెతో
మంచుతో మేటిరాయంచతోడ
పాలతో పెన్మగరాలతో వెన్నెల
జాలుతో క్రొన్నెలరాలతోడ

గుత్తఁగఁగొంటి మొక్క యెడఁగూర్చినవానిని జూడ రండటం
చుత్తులయొత్తడిన్ మెఱుఁగు లొత్తఁగఁజూపుచు నెల్లుకైసరుల్
గుత్తపుఁగుట్టుచే నొడలి కూర్పునఁగల్గిన నూఱురేకులన్
చిత్తరులెల్లనమ్ముదురు చెన్నుఁదలిర్ప తెసుంగుటంగడిన్.

చిత్తరులెల్ల వ్రాసి రఱచేతను గన్నులు గల్గునట్లుగా
నుత్తుల నెల్లఁజెప్పి రస ముప్పయనంబుగ పూలపాన్పులన్
కత్తులబోనులో నమరికం గనఁజేసి రనుంగు చేతిచే
పొత్తులదారమున్ బ్రదుకుపూసలుగూర్చిరి తెల్గుకైసరుల్

ఒంటమి నింటరంపు నెదురొత్తుల నాడెడి కూర్మియాటలో
జంటతనఁపుసందడుల జాటినసొమ్మి మెఱుంగుపెట్టుచున్
కంటుదసంబు వోవఁగ జగాజగితో కడవన్నె దెచ్చుచున్
దంటలుగాఁగ నీతెనుఁగు నాఁటను నిల్చిరి తెల్గుకైసరుల్.

మున్నడిపెంపు లెల్ల మునుమున్నడివోవనివేల్పుబాసలో
వన్నెలచిన్నెలం దెలుఁగువాడికఁ గాఁగ నొనర్చి రింపుగా
క్రొన్ననఁ గొమ్మచేవ నొడగూర్చినవారలు మేలితెల్విచే
కన్నడగించువాని నెద కన్నడిఁ జూపిరి తెల్గుకైసరుల్.

బ్రదుకను నెత్తపుం బలకపై తగుసారె లొడళ్ళ వాకిళుల్
గదియఁగ నన్నెపున్నెములుగా నొడఁగూర్చిన రెండునట్టులున్
పదిపదులైన పెన్నుసురు పండెము లొడ్డుచు మేనిపీఁటపై
పదిలపుజూద మాడు పరిపాటినిఁ దెల్పిరి తెల్గుకైసరుల్.

వలపులు నించునట్లు గలువ ల్వేదఁజల్లెడు పండువెన్నెలల్
వలపులునించి మేనిచలువంబునఁ దెమ్మెర లొప్పునట్టులన్
నిలుకడఁగల్గి క్రొమ్మెఱుఁగు నేలపయి న్నడయాడునట్టులన్
తెలుఁగునఁ జాటుకై తలను దీర్చినవారు తెలుంగుకైసరుల్.

మురువుగఁ గమ్మతావులు గములొక్కను తావులనుండి వచ్చి లేఁ
బొరలను ముద్దువెట్టి యెడ పుప్పొడి రాలిచి తీవకన్నెకున్
మెరవడి నెల్ల నించి మెలమెల్లఁగ నెల్లర మేలుకొల్పు తె
మ్మెరలు తెనుంగుతోఁట నెలయింపుఁగ నించిరి తెల్గుకైసరుల్.

దిరిసెనపూలపానుపుఁగఁ దేనియవాఁగుగ మంచుచల్వరా
యరఁగుగ పేర్మియూటలనునంటిన కాలువగాఁగఁ గబ్బపున్
సిరిజవరాలి సోయగపుచిన్నెలకు న్నెలవై నయట్లుగా
యరలఁగఁ జేసి రీ తెనుఁగునందున కైతల తెల్గుకైసరుల్.

తెలుఁగు పొలుపు

గాణలు కైసరుల్ తెనుఁగుకైతల తీవెలసూటి మీటుచో
గ్రేణియొనర్చుచుం బలుకరింపుచునుండు తెనుంగు కిన్నరల్
రాణఁదలిర్ప పల్కుజవరాలి మెఱుంగు తుఱుంగలించు నొ
డ్డాణపుపైఁడిమువ్వలఁగడల్కొను మవ్వములైన సవ్వడుల్.

ఆణిమెఱుంగులౌ తెలుఁగుటందపుగ్రావాలను గ్రాలు జిల్గులన్
పోణిమి మీఱఁగాఁదలఁపుబొందున గంటపుసూదికుట్టుచే
రాణను పల్కులేమ తెలిరంగు సురంగుచెఱంగునందు సూ
యాణముగాఁగఁ గబ్బముల నాదట నల్లిరి తెల్గుకైసరుల్.

అందముచందముంగలుగు నచ్చతెనుంగు చెలుంగు లింపగున్
జెందొవవిందుకందు తొలిచిందిన చిందులు పల్కులేమకున్,
గుందును కందులేని తళుకుందన మందిన కుందనంబునౌ
నందియలందుఁ బొందికల నందిన దందడులైన సందడుల్.

నాలుగుగ్రోవలైన పదునాలుగుమిద్దెల ప్రావుఁదోఁటలో
వేలుపుబాసచెట్లను జవింగొనుఁదోరపుబండ్లు మేల్చవుల్
జాలయినట్టి కబ్బములఁజక్కెర లెన్న తెనుంగుఁగబ్బముల్
వేలుపుబాస పాల్కడలివెన్నలుగావొ తలంచిచూడఁగన్.

చవిలేని బ్రబ్బిమిపండ్లను
చవు లూఱెడునట్లు చేసి జగమంగడిలో
దవిన వెలజాడ గనఁగాఁ
గవి చేసెడుఁగాదె తెలుఁగుకైసరి యెపుడున్.

తీరుతీయంబులై తేట తెల్లంబులై
చెలువారునట్టి పల్కులమఱుంగు
నాణిముత్తెంబులై యపరంజిమువ్వలై
కనుపట్టుబ్రాల చొక్కపు మెఱుంగు
నుడివోనినుడువులై కడివోని తలఁపులై
పోడిమి మించు కూర్పులతెఱంగు
చదువుల కుదురులై చదురుల కిరవులై
పాటిల్లు తొంటికబ్బపుహారంగు

పుట్టతేనియపోలిక నిట్టలంపుఁ
దీయఁదనమున భాసలదీటు గనక
నాఁటుపలుకుల లోపల నాడెమైన
తెనుఁగుభాసయ మాకెల్ల తెలివునించు

నెఱతన మెప్పగాఁ మనికి నిండుదనంబును రూపుకోపులన్
కఱవిడి వోవఁగా దెనుఁగు గబ్బపుటద్దమునందుచూపుచున్
తెఱపి యొకింతలేని విను తెన్నున చుక్కల లెక్కవెట్టెడిన్
ఎఱుకువమీఁదగాక తలమే తెలియంగ తెలుంగు కైసరిన్.

తెలుఁగు కైత

చదివినకొలఁదియు చవులూఱఁజేసెడు
పలుకుచే బెట్టు వీనులకు విందు
నాఁటినకొలఁదియు న్మాటలకూరుపు
నొడలగగుర్వాటు నొదవఁజేయు
తెలిసినకొల్ఁదియు తెలివి వెల్గును నించి
మఱకువ చీకటిమాయఁజేయు
తఱచినకొలఁదియు దలఁపుతీపుల నించి
హాయిదా నెదకుఁ బెంపారఁజేయు

వెన్నెలం దేల్చినట్టుల విన్న వాఁక
నీటఁ బ్రాల్చినయట్ల పన్నీరుజల్లి
కప్పురము గప్పినట్టుల గడనమీఱు
తీరుగన్గిన దొకటి మా తెలుఁగు కైత.

తు ది ప లు కు

ఇప్పటికిరువది రెండేండ్ల క్రిందట నీకృతి యవతరణము. కృతికి శ్రీకారము చుట్టిననాడి కవితాజ్యోతిని వెలిగింపఁజేసిన గృహలక్ష్మి కీర్తనీయ పవిత్ర చరిత్ర లక్ష్మీకాంతము - ఆది నుండి కాంతా సమ్మితమగుటచే నీకావ్య మామె యమృత మాతృమూర్తివలె యంత ర్వాణులకు ననవరత రసాస్వాదనీయమై వెలసినది.

మొదట శృంగారశాస్త్రి- వెనుక ఖాదీశాస్త్రి. ఆపై కల్యాణి శాస్త్రి- కడగు గంటి....శాస్త్రి 'భావ' సంక్రాంతి 'కల్యాణి'లో నిందుండి పల్లెపట్టు పద్యములను పండ్రెండింటిని ముద్రించి దీని వెలుఁగు వాకిలి తెఱచినాఁడు - కడుఁగూర్చు నెయ్యుఁడు - కైలాసవాసి.

కాకినాడలో-కళాశాలలో-మఱి పదేండ్ల తరువాత ...తెలుఁగు పొలుపురేకతో చిన్ని పొత్తముగ చేవ నందినది. సుకుమారమతులగు విద్యార్థినీ విద్యార్థుల యాదరాభిమానములు- సుప్రసిద్ధ పండిత కవుల యానిర్వ్యాజ సంభావనములు-వొకేసారి చూఱఁగొన్నది.

చెన్నపురిలో మదరాసు విశ్వవిద్యాలయమున నున్నతోద్యోగమున నున్న కొన్నేండ్లకు, చెన్నైనరూపుతో తెలుఁగుపొలుపుల తీరుతీయములతో, తెలుఁగుతల్లిని కైసేసి, తెలుఁగు వెలుగును నించిన దివ్యకృతిగా తేజరిల్లినది. వాఙ్మయోద్ధారకులును, నీ నడమనే కీర్తిశేషులు వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిలవారు దీనిని ప్రథమమున ప్రకాశమాన మొనర్చిరి. ప్రకటనమైనదాదిగా పండితులు, కవులు, మఱియు నెంద రేని యుద్దండ విమర్శకులు నిండుమనంబుతో దీనినిఁ గొండాడిరి. పత్రికలు బహుళముగా ప్రశంసించినవి. విద్యావ్యాపక సంస్థాధిష్ఠాతలైన విశ్వవిద్యాలయములవారు దీనిని ప్రథమ శాస్త్ర పరీక్షకు పాఠ్యగ్రంథముగా నిర్ణయించి ద్వితీయ ముద్రణమునకుఁ హేతుభూతులైరి. ఉస్మానియా విశ్వవిద్యాలయపు పట్టపరీక్షా గ్రంథమగు దీనిని నాగార్జున ప్రింటింగ్ వర్క్సువారు సకాలములో, చక్కగా ముద్రించి యిచ్చిరి. వారికందఱకు నామనఃపూర్వక కృతజ్ఞతా వందనములు. —ని. వెం.

BCi

KABB103B58

BC

గ్రంథకర్త ఇతర గ్రంథాలు

ఆంధ్ర వచన వాఙ్మయ చరిత్ర	....	2–0–0
ఉదాహరణ వాఙ్మయ చరిత్ర	...	3–0–0
త్రిపురాంతకోదాహరణము	...	1–0–0
చిన్నయసూరి జీవితము	...	1–0–0

ప్రతులకు :

బుక్‌లవర్స్ (ప్రియివేట్) లిమిటెడ్.

కాచిగూడ చౌరస్తా, హైదరాబాదు.

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KABB103B158
పుస్తకం పేరు	మంచుపల్లె తెలుగు పాలపు
తారీఖు	03 June 2024
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	107
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	C, BC
రేఖ పేజీలు	NO
తయారు చేసినవి	SWAPNA
పేజీలు లెక్కపెట్టినవి	Nageshwari
ప్యాక్ చేసినవి	Naveen
పరీక్ష చేసినవి	sharmila
పేజీలు సరిచూసినవి	
బైండింగు చేసినవి	
ప్యాకింగు చేసినవి	
పరిస్థితి	Good